RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 ‖ సంచిక : 11 ‖ గుంటూరు ‖ గురువారం, మే 15, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12



# ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలు

- విమ్స్ లో మోకాళ్ల ఆస్పత్రికి ఆపరేషన్లు
- 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు
- అందుబాటులోకి ఎయిమ్స్‌లో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలూ
- ఎయిమ్స్ నుంచి మంగళగిరి అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో ఉన్న మంగళగిరి ఎయిమ్స్ ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. ఎయిమ్స్‌లో ఉన్న విభాగాలతోపాటు తాజాగా గుండెకు సంబంధించి సర్జరీ విభాగాన్ని ప్రారంభించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ అహంథెం సాంతా సింగ్ తెలిపారు. ఎయిమ్స్‌లో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలూ అందుబాటులోకి రాగా.. ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీని కూడా విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలను ప్రారంభించామన్నారు. ఎయిమ్స్‌లో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాక్‌థాన్‌ను నిర్వహించారు. ఎయిమ్స్ నుంచి మంగళగిరి అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డియాక్ అరెస్ట్ సమయంలో అత్యవసరంగా నిర్వహించాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌ని ముఖ్యమంత్రికి అత్యవసర వైద్యసేవల నిమిత్తం కంటింజెన్సీ ఆసుపత్రిగా కూడా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇప్పటి వరకు మణిపాల్ ఆసుపత్రి ఒక్కటే కంటింజెన్సీ ఆస్పత్రిగా ఉంది.కేంద్రం విభజన చట్టం ప్రకారం అమరావతి పరిధిలోని గుంటూరు జిల్లా మంగళగిరిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు అక్కడ పనుల్ని వేగవంతం చేస్తూ ఒక్కో విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఎయిమ్స్‌లో ప్రజలకు సేవలు కూడా అందుతున్నాయి. ఈ మేరకు ఇటీవల ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణం కోసం భూమిని కేటాయించారు. నేషనల్ హైవే పక్కన 10ఎకరాల భూమి కోసం ప్రతిపాదనలు పంపించారు. 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కాలేదు.. ఈ విషయాన్ని గమనించి, అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ చొరవతో.. ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో నేషనల్ హైవే పక్కన కొలనుకొండలో 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు అక్కడ ట్రామా కేర్ ఏర్పాటుకు అడుగులుపడుతున్నాయి. ఎయిమ్స్‌కు 965 పడకలు మంజూరు కాగా.. ప్రస్తుతం 650 ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచడంతో పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు విశాఖపట్నంవాసులకు తీపికబురు.. రూపాయి ఖర్చు లేకుండా మోకాళ్ల నొప్పులకు ఫ్రీగా ట్రీట్మెంట్ అందుతోందని మీకు - మిగతా3లో



## సింధూ జలాలపై పునఃసమీక్షించండి

- భారత్‌కు పాకిస్థాన్ విజ్ఞప్తి
- సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుంది
- ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉంది
- ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు.
- పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే

# నేనెప్పుడూ నిత్య విద్యార్థినే!



- ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటా
- కోడిగుడ్ల ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానం
- మాంసం ఉత్పత్తిలో 5, పాల ఉత్పత్తిలో 7వ స్థానం
- గ్రామాల్లో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్ రద్దు చేస్తాం
- కులవృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు
- పశు సంవర్థక శాఖ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి**

పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉందని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడల్లా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. విజయవాడలో బుధవారం హెూటల్ మురళీ ఫార్చ్యూన్‌లో జరిగిన పశు - మిగతా3లో



## చెరువుల్లో మునిగి 8 మంది మృతి

**కడప, ఏలూరు జిల్లాలో ఘటన**

**భీమడోలు**

కడప, ఏలూరు జిల్లాల్లో చెరువుల్లో మునిగి బుధవారం 8 మంది చిన్నారులు మృతి చెందారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లెపల్లె చెరువులో ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు నీటిలో మునిగిపోయారు. వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. కడప జిల్లాలో 5 గురు చిన్నారుల మృతిపై మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఏలూరు జిల్లా భీమడోలు మండలంలో విషాదం చోటు చేసుకుంది. బుధవారం మధ్యాహ్నం కోమటిగుంట చెరువులో మునిగి ముగ్గురు మతి చెందారు. భీమడోలు మండలంలోని పెదలింగంపాడులో వేడుకకు హాజరైన నలుగురు తిరుగు ప్రయాణంలో కాలకత్యాల కోసం కోమటిగుంట - మిగతా3లో



## అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకం

- కేంద్రమంత్రి జైశంకర్
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదు
- పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగించాలి

# పండుగ వాతావరణంలో తెదేపా మహానాడు



- ఏర్పాట్లపై మంత్రి లోకేశ్ సమీక్ష
- "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం
- పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం
- గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు
- అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు.

**మంగళగిరి**

తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మహానాడును మే 27 నుంచి 29 వరకు కడపలో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశమయ్యారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు వసతి, - మిగతా3లో

## సంపాదకీయం

# ఫ్రీ ట్రేడ్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది.

మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి.

కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యుసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి.

సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డాఎం స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. నల్లచట్టాలను విధానం రద్దు చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయించుకున్నామో సి2 ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

# అమర వీరుడు సుఖ్‌దేవ్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహెూర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహెూరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహెూర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహెూరులో "నవ జవాన్ భారత సభ" ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహెూర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. Warrant of Execution On Sentence Of Death అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహెూర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహెూర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని...సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహెూర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు.సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.

# ముక్తిదాయకం.. పుష్కర స్నానం

మేషే గంగా వృషే రేవా మిథునేతు సరస్వతీ కర్కటే యమునా ప్రోక్తా సింహే గోదావరీ స్మృతా కన్యాయాం కృష్ణవేణీచ కావేరీ ధటకే స్మృతా వృశ్చికే తామ్రపర్ణీచ చాపే పుష్కర వాహినీ మకరే తుంగభద్రాచ కుంభే సింధునదీ స్మృతా మీనే ప్రణీతా నదీచ గురోస్సంక్రమణే స్మృతా పుష్కరాఖ్యౌ మునీనాంహి బుధై స్మృతా.." దేవగురువగు బృహస్పతి మేష రాశిలో ఉన్నప్పుడు గంగానదికి, వృషభరాశిలో ఉన్నప్పుడు నర్మదా నదికి, మిథున రాశిలో ఉన్నప్పుడు సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో ఉన్నప్పుడు యమునా నదికి, సింహరాశిలో ఉన్నప్పుడు గోదావరి నదికి, కన్యారాశిలో ఉన్నప్పుడు కృష్ణా నదికి, తులారాశిలో ఉన్నప్పుడు కావేరి నదికి, వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు తామ్రపర్ణి నదికి, ధనూరాశిలో ఉన్నప్పుడు బ్రహ్మపుత్రకు, మకర రాశిలో ఉన్నప్పుడు తుంగభద్రా నదికి, కుంభ రాశిలో ఉన్నప్పుడు సింధు నదికి, మీన రాశిలో ఉన్నప్పుడు ప్రణీతా నదికి, పుష్కరాలు చెప్పబడ్డాయి. పుష్కరం అనగా జల స్వరూపం జలాది దేవతగా సమస్త తీర్థములకు నెలవై ఉండి తీర్థరాజు అను పేరుతో లోక కళ్యాణ కారకు డైనట్లు శాస్త్రములు తెలుపు తున్నాయి. పూర్వము తుందిలుడనే బ్రహ్మణోత్తముడు మహేశ్వరుని గూర్చి తపస్సు చేసి తన అష్ట–మూర్తులతో ఒకటైన జల స్వరూపముతో పుష్కరుడు అను నామముతో పరమ శివుని ఐక్యమై ఉండుటకు వరము పొంది, పరమే శ్వరుని సాయుజ్యము పొంది ఉండగా బ్రహ్మదేవుడు సృష్టిని శక్తివంతము చేయుటకై శివుని వరముతో ఆ పుష్కరుని స్వీకరించి, తన కమండలము నందు ఉంచుకొని సృష్టి కార్యం నిర్వహిస్తుండగా, బృహస్పతి బ్రహ్మను వేడుకొని ఆ పుష్కరుని తన వెంట ఉండుటకై వరమును కోరెను. గ్రహాధి పత్యమును, ముక్కోటి దేవతలకు గురువుగాను అపుష్కరుని సన్నిదిని శక్తి వంతుడై యుండునట్లు కొరుకొనగా పుష్కరుడు బ్రహ్మను వీడి రాకకు సమ్మతించక పోగా బ్రహ్మదేవుడు, ఆ పుష్కరుని కోరికపై ముక్కోటి దేవతలతో మూడున్నర కోట్ల తీర్థములతో, మహర్షులతో, ఆ పుష్కరుని వెంట ఉండి, బృహస్పతి, ఆయా రాసులలో (మేషాది రాసులలో) చరించు చున్నప్పుడు ఆయా నదులకు (మేషేచ – గంగా) అను సూత్రాను సారం పుష్కరాలు నిర్వహిస్తారు. ప్రతి నదికి ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పన్నెండు రోజులపాటు పుష్కరా లను ఎంతో వైభవంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా 2025 మే 15 నుంచి మే 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహిస్తారు. సరస్వతీ నది హిందూ పురాణాలలో ఒక ముఖ్యమైన నది. ఋగ్వేదంలో ఈ నదిని ఎంతో పవిత్రంగా కీర్తించారు. తూర్పున యమునా నది, పశ్చిమాన శతద్రూ నది దీనికి సరిహద్దులుగా ఉండేవి. అయితే, మహాభారత కాలానికి ఈ నది ఎండిపోయినట్లు చెబుతారు. ప్రస్తుతం సరస్వతి పేరుతో ఒక చిన్న నది ఘగ్గర్ నదికి ఉపనదిగా ప్రవహిస్తోంది. చాలా మంది పండితులు ప్రాచీన సరస్వతీ నది ఇదే అయి ఉండవచ్చని భావిస్తున్నారు. సరస్వతీ దేవి తొలుత నదీ దేవతగా ఆరాధింపబడి, తరువాత విద్యా, జ్ఞాన, సంగీత, కళల అధిదేవతగా గుర్తింపు పొందింది. హిందువులు సరస్వతీ నదిని అంతర్వాహినిగా భావిస్తారు. గంగా, యమునా నదుల సంగమమైన త్రివేణి సంగమంలో సరస్వతి కూడా కలిసి ఉంటుందని విశ్వసిస్తారు. సరస్వతీ పుష్కరాల సమయంలో భక్తులు అనేక పవిత్ర కార్యకలాపాలలో పాల్గొంటారు. ధ్యానం చేయడం, సాంప్రదాయ ఆచారాలను పాటించడం, ప్రార్థనలు చేయడం, పవిత్ర స్నానాలు ఆచరించడం వంటివి ముఖ్యమైనవి. ఈ సమయంలో నదిలో స్నానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. 2025లో జరగబోయే సరస్వతీ పుష్కరాలు బద్రీనాథ్ సమీపంలోని మానా గ్రామంలో ముఖ్యంగా జరగనున్నాయి.

ఇక్కడ ఈ నది అలకనంద నదిలో కలుస్తుంది. అలాగే ప్రయాగరాజ్ లో కూడా త్రివేణీ సంగమంలో పుష్కరాలు నిర్వహిస్తారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలో కూడా సరస్వతీ పుష్కరాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరంలో ఈ పుష్కరాలు జరగనున్నాయి. కాళేశ్వర క్షేత్రానికి ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమిస్తాయి. ఈ సంగమ స్థానంలోనే అంతర్వాహినిగా సరస్వతీ నది కూడా కలుస్తుందని నమ్ముతారు. అందుకే కాళేశ్వరాన్ని దక్షిణ కాశిగా పిలుస్తారు. ఇక్కడ శివలింగంతో పాటు యమలింగం కూడా ఉండటం విశేషం. పూర్వం యముడు మనుషుల పాపాలను తొలగించి వారికి ముక్తిని ప్రసాదించమని శివుడిని ప్రార్థించగా, శివుడు ఆ కోరికను మన్నించాడు. అందువల్ల ఇక్కడ ఒకే ప్రాణమట్టంపై రెండు లింగాలు కొలువై ఉన్నాయి. కాళేశ్వరంలో సరస్వతీ నది గుప్త కామినిగా ప్రవహిస్తుందని చెబుతారు. ఆలయంలో శివలింగంపై పోసిన నీరు, ఆ లింగంలోని నాసికా రంధ్రాల ద్వారా భూమార్గంలో ప్రవహించి గోదావరి, ప్రాణహిత నదులతో కలుస్తుంది. అందుకే ఇక్కడ సరస్వతీ పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. కాళేశ్వరం పెద్దల పిండ ప్రదానానికి కూడా ముఖ్యమైన క్షేత్రం. కాశీకి వెళ్లలేని వారు ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఇది కాశీలో జరిపినంత పుణ్యప్రదమని విశ్వసిస్తారు. అలాగే, కాళేశ్వరంలో దక్షిణ భారతదేశం లోనే అరుదైన సరస్వతీ దేవి ఆలయాలలో ఒకటి ఉంది. మరొక అరుదైన సూర్య దేవాలయం కూడా ఇక్కడే కొలువై ఉండటం విశేషం. పచ్చని ప్రకృతి మధ్య నెలకొని ఉన్న ఈ క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. మొత్తం మీద, సరస్వతీ నదీ పుష్కరాలు ఒక పవిత్రమైన సందర్భం. ఇది నదీమాతకు కృతజ్ఞతలు తెలుపుకునే సమయం, ఆధ్యాత్మిక చింతనకు, పవిత్ర స్నానాలకు ప్రాధాన్యతనిచ్చే సమయం. కాళేశ్వరం వంటి క్షేత్రాలలో ఈ పుష్కరాలను నిర్వహించడం ఆ ప్రాంతానికి మరింత పవిత్రతను చేకూరుస్తుంది. భక్తులు ఈ సమయంలో పాల్గొని పుణ్యం పొందాలని ఆశిస్తారు. సరస్వతీ నది కేవలం ఒక నీటి ప్రవాహం కాదు, అది జ్ఞానానికి, వివేకానికి, పవిత్రతకు చిహ్నం. ఈ పుష్కరాల సమయంలో ఆ నదిలో స్నానం చేయడం ద్వారా భక్తులు తమ అంతరంగిక శుద్ధిని పొందుతారని విశ్వసిస్తారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివస్తారు. సరస్వతీ నదీ పుష్కరాలు ముక్తిని ప్రసాదించే ఒక గొప్ప అవకాశం.

# గృహమే కదా స్వర్గసీమ



శాస్త్రసాంకేతిక విప్లవం ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చి వేసింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. మరమనుషులు పుట్టుకొచ్చారు. విశాల భావనలు కురుచనైపోయాయి. ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోయి, చిట్టి న్యూక్లియర్ కుటుంబాలు మొలుచుకొస్తున్నాయి. అమ్మమ్మ, నాన్నమ్మ, తాతలు, పెద్ద నాన్న, పెద్దమ్మ, పిన్ని, బాహోయ్‌ల బంధాలు బలహీనపడుతున్నాయి. 'వన్ ఆర్ నన్' సూత్రాన్ని కుటుంబ నియంత్రణ యంత్రాంగం నేర్పింది. కుటుంబం చిన్నదై, మనసులు కురుచనైపోయాయి. నేటితరం నెట్టిట్లో ఒంటరి సంసారాలు చేస్తున్నది. ఒక్కగానొక్క సంతానమని అతి ముద్దు చేసి గారాబం చేస్తూ, ఒంటరి పక్షుల వలె పంజరంలో పెట్టి పెంచుతున్నాం. ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధాలు, త్యాగాలు, కలిమిలేముల భావనలు, పరస్పర సహకార భావనలు, దయ కరుణలు బిత్తరపోయా చూస్తున్నాయి. కుటుంబ విలువలు తగ్గి అరాచక పోకడలు పెరుగుతున్నాయి. జీవనశైలిలో అనూహ్య మార్పులు వస్తున్నాయి. అమ్మనాన్నలు, పిల్లల మధ్య కూడా వాణిజ్య బంధాలు పుట్టుకొస్తున్నాయి. జీవన గమనం వేగం పుంజుకుంది. తెలియని దానిని పొందడానికి ప్రయాసలు పెరుగుతున్నాయి. విలువలకు తూట్లు పొడుస్తూ కొత్త పోకడలు మొలుస్తున్నాయి. కుటుంబ భావనలు తరిగిపోయి అశాంతి జనిస్తున్నది. కుటుంబమే ప్రథమ పాఠశాల, అమ్మనాన్నలే తొలి గురువులుగా లేత వయస్సు నుంచే వ్యక్తిత్వ వికాస పాఠాలు నేర్పాలి. జాతి నిర్మాణంలో కుటుంబ విలువలే పునాదులు. సామాజిక, ఆర్థిక ప్రగతిలో కుటుంబ సభ్యుల భూమిక ప్రధానమైంది. కష్టనష్టాలను అధిగమించే 'షాక్ అబ్జార్బర్'లుగా కుటుంబాలు నిలవాలి. సంపదలతో మాత్రమే సంతోషాలు రావని, త్యాగాలతో కూడిన ప్రేమానురాగాలే అసలైన ఆనందాల నిధులని తెలుసుకోవాలి. మానవాళి మనుగడకు కుటుంబమే ప్రధాన యూనిట్. పౌర సమాజానికి కేంద్ర బిందువు కుటుంబం మాత్రమే. కుటుంబ భావనలకు భారత్ ప్రధాన కేంద్రం అయ్యింది. భార్యాభర్తలు, తమ సంతానం, నాన్నమ్మ, తాతలతో కూడిన కుటుంబం ఓ అద్భుత విశ్వవిద్యాలయం. దైనందిన జీవితంలో కుటుంబం మాత్రమే సుఖదుఃఖాలను తట్టుకోవడం నేర్పుతుంది. కుటుంబ విలువలే జాతికి ఊపిరిగా నిలుస్తాయి. జాతి సంస్కృతి వారసత్వాలకు పునాదులు కుటుంబాలు అని తెలుసుకొని కుటుంబ వ్యవస్థలను గౌరవిద్దాం. గృహం అంటే గోడలు – గదులు కావని, ప్రేమలతో కట్టుకున్న గోడలతో కూడి అందమైన, ఆనందాల హరివిల్లు అని తెలుసుకోవాలి.

పౌర సమాజ క్రమశిక్షణకు పునాదులుగా నిలుస్తున్న కుటుంబాల ప్రాధాన్యాలను వివరించడానికి 1993లో ఐరాస నిర్ణయాన్ని ఆధారంగా సాలీనా ప్రతి ఏట 15 మే రోజున "అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ ఫ్యామిలీ డే" పాటించుట 1994 నుంచి ఆనవాయితీగా మారింది. కుటుంబ బంధాలు పటిష్టమైనపుడు విశ్వశాంతి నెలకొంటూ, సమాజాభివృద్ధి వేగం పుంజుకుంటుంది. పౌర సమాజానికి గుండెకాయ కుటుంబం మాత్రమే. కుటుంబంలోనే మానవీయ విలువలు ప్రారంభం అవుతాయి. సమస్యలకు పరిష్కార వేదికలుగా కుటుంబాలు నిలుస్తున్నాయి. సఖ్యత కొరవడిన కుటుంబాల ప్రభావం పౌర సమాజ సంక్షేమంపై నేరుగా పడుతుంది. పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగాలు కుటుంబ శాంతిని హరించి వేస్తాయి. కుటుంబ సమస్యలకు సామాజిక, ఆర్థిక, సాంకేతికత, పట్టణీకరణ, వలసలు, వాతావరణ మార్పుల ప్రభావాలు పడుతున్నాయి. అంతర్జాత కుటుంబ దినోత్సవం–2025 ఇతివృత్తంగా "కుటుంబం : సుస్థిరాభివృద్ధి దిశగా ప్రణాళికలు" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ప్రేమ, పరస్పర గౌరవం, వివేకం, పరస్పర సహకారం లాంటివి కుటుంబాలను ఏకం చేస్తున్నాయి. దాదాపు 80 శాతం కుటుంబాలు వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల్లో ఉంటున్నాయి. కుటుంబాలతో వ్యవసాయానికి ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. సుస్థిర సాగు పద్ధతులు పాటించిన కుటుంబాలు పర్యావరణ పరిరక్షకులుగా నిలుస్తారు. కుటుంబ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధులు, కార్బన్ ఉద్గారాలు, ప్రతికూల వాతావరణ మార్పులు, పేదరికం లాంటి అంశాలు కుటుంబ శ్రేయస్సుకు పునాదులుగా నిలుస్తాయి. అల్ప ఆదాయ దేశాల ప్రజల జీవనోపాధులు సహజ ప్రకృతి వనరులపై మాత్రమే ఆధారపడడంతో రేపటి తరం శ్రేయస్సు గాల్లో దీపంగా మారుతోంది. నిన్నటి తరం చేయలేని పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో కనీసం నేటితరం కుటుంబాలు నడుం బిగించాలి. కుటుంబ సమస్యలను పరిష్కరిస్తే ప్రపంచ సమస్యలను పరిష్కరించినట్లే అని తెలుసుకోవాలి. కుటుంబాలను ఆనంద కోవెలలుగా మార్చాలి. నిస్వార్థ ప్రేమలకు చిరునామాలు కుటుంబాలు. మనల్ని వరించిన అపూర్వ వరం కుటుంబ ప్రేమ మాత్రమే. ఆరోగ్యం, సంపద, పనిలో సమతుల నిబద్ధత, మహిళా హక్కులపై దృష్టి సారించాలి. కుటుంబాన్ని పౌర సమాజ భవనానికి పటిష్ట సౌధం కావాలి. మూడు, నాలుగు తరాల ప్రేమానురాగాల సమ్మేళనమే ఓ ఆదర్శ కుటుంబం. మనకు పుట్టుకతోనే దేవుడు ఇచ్చిన వరం ఓ అపురూప కుటుంబమే. కుటుంబ వాతావరణమే పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంధనం. పేదరిక నిర్మూలన, వాతావరణ మార్పుల కట్టడి, లింగ సమానత్వాలు కుటుంబం నుంచే ప్రారంభం కావాలి. శాంతి, సౌభాగ్యాలకు నెలవులు కుటుంబాలు కావాలి. కుటుంబ సహకారం లేకుండా ఏ విజయం కూడా పరిపూర్ణం కాదు. ప్రేమలు వికసించడం, మధుకరా జ్ఞాపకాల నిధులు సాధించడం, నిత్యం నవ్వుల పువ్వులు పూయించడం కుటుంబ కోవెలకు మాత్రమే సుసాధ్యం. పౌర సమాజ వృక్షానికి వివిధ దిశల్లో విస్తరించిన కొమ్మలు, శాఖలే కుటుంబాలని తెలుసుకోవాలి. మన ఆశ, శ్వాస, ఉనికి, ఊపిరి కుటుంబమే. మన జీవిత ప్రారంభం, అనంత ఆనందాల దేవాలయం కుటుంబమే అని తెలుసుకొని కుటుంబ పునాదులను పటిష్ట పరుచుకుందాం, బాధ్యత కలిగిన రేపటి తరాన్ని బహుకరిద్దాం. ప్రతి గడపకు పసుపు పారాణి, మామిడి తోరణాలు మంగళకరం అయినట్లు, ప్రేమల పునాదుల మీద నిర్మితమైన ఆదర్శ కుటుంబాలు "గృహమే కదా స్వర్గ సీమ" అయితే, "దేశమే సౌభాగ్యాల కోవెల"గా మారుతుంది.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# బస్సు సర్వీసులను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, మే 14,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నుంచి వేవ్ రాక్ కు నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఆర్టిసి బస్సు సర్వీసులను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ శెనిగల ధన్ రాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ప్రయాణ నేస్తం ఆర్టీసీ అని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని నిరుపేద విద్యార్థులు, లబ్ధిదారులు నగరంలోని సుదూర ప్రాంతాలను చేరుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆర్టీసీ అధికారులతో సమావేశమై నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్దకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని,

అందులో భాగంగానే నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటుచేసి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మా సమస్యను తెలుసుకొని ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కు స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు తలారి రాము, గోపాల్ నాయక్, సలీం, జావిద్, రామ్ రెడ్డి, విద్యా మోహన్, లక్ష్మి, జ్యోతి, కృష్ణవేణి, అజయ్ షా, భరత్ మహేష్, కాంతారెడ్డి, స్వామి శంకర్ నాయక్, రాజు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు సమ్మర్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోండి

**మండల విద్యాశాఖ అధికారి కే లక్ష్మి**





దమ్మపేట, మే14(వుదయం ప్రతినిధి): దమ్మపేట మండల విద్యాశాఖ అధికారి కే లక్ష్మీ మాట్లాడుతూ దమ్మపేట మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ పట్వారి గూడెం , పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి సమక్షంలో మే నెల 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వాహించబడుతుంది.

అని ఆమె తెలియజేశారు వేసవికాలంలో విద్యార్థులకు పలు అంశాల పైన శిక్షణ ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించి ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి నైపుణ్య అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వివిధ విభాగాలలో శిక్షణ ఇచ్చి వారిని ఆటపాటలతో కంప్యూటర్ విద్యతోపాటు వ్యాయామ విద్య డ్రాయింగ్, పేపర్ తో బొమ్మలతయారీ,కుట్లు అల్లికలు, సైన్స్, ఎక్సపర్మెంట్స్ చేపించడం, స్పోకెన్ ఇంగ్లీష్,నేర్పడం, మాల్గుడి కథలు చూపించడం,జరుగుతుంది.ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరు ఈ సమ్మర్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

# బీరప్ప స్వామిని దర్శించుకున్న: బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్



మానకొండూర్ (వుదయం ప్రతినిధి):మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బీరప్పస్వామి బోనాల పట్నాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు బీరప్ప స్వామి దేవాలయానికి బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా రాపాక ప్రవీణ్ ను కురుమ సంఘం నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు గుండేటి లక్ష్మీనారాయణ, మాజీ ఉప సర్పంచ్ తోంటి అశోక్, తోంటి ఓదెలు, కొయ్యడ వెంకయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన చక్ర సహిత శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల మే 14 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం దామెర మండలం ఊరుగొండ లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న నూతన సుదర్శన చక్ర సహిత శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాలలో బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం ఆలయ ప్రాంగణంలోనికి ఆహ్వానించగా అనంతరం ఎమ్మెల్యే స్వామివారి సన్నిధానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వీరి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రత ఏర్పాటు



జయశంకర్ భూపాలపల్లి మే 14(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గురువారం (నేడు) కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం(నేడు) సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలుపర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించ నున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**నూనె కుమార్ యాదవ్**



కొండపాక మే14(వుదయం ప్రతినిధి): నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఏదైనా అనారోగ్య సమస్య ఏర్పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడితే సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బారాస పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. దుద్దెడ గ్రామంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ దుద్దెడ గ్రామ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్ ముదిరాజ్ లతో కలిసి నూనె కుమార్ యాదవ్ బుధవారం రోజు పలువురు లబ్ధిదారులైన ఆత్కూరి సుధాకర్ 42,000, దయ్యాల అండాలు 17,500, జక్కుల లక్ష్మీ 24000,ఇద్దుమ్ కరుణాకర్ 20500 లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినా చెక్కులను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు వైద్య ఖర్చులకోసం ఆస్పత్రిలో ఉన్నప్పుడు అయితే ఎల్ఓసి ద్వారా, చికిత్స పొందాక డిశ్చార్జ్ అయిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆ ట్రీట్మెంట్ కయ్యే ఖర్చులను ప్రభుత్వం ద్వారా పొందే అవకాశం ఉందన్నారు.ఈ చెక్ ల మంజూరు విషయం లో సహకరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిక్కుడు బాను, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకులు ఎండి ముగ్ధుమ్, జక్కుల రాకేష్ యాదవ్, దయ్యాల నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కర విధులు కేటాయయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మే 14(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కర విధులు కేటాయయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ 12 రోజులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు బుధవారం కాలేశ్వరం దేవస్థానంలోని కళ్యాణ మండపంలో విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి కేటాయించిన విధుల పట్ల దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుతున్నామని, అందుకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు లక్షకిపైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం ఆసాంతం అప్రమత్తంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన లొకేషన్స్ లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని తెలిపారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి ఆయా శాఖలకు తగు చర్యలు నిమిత్తం సిఫారసు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 15వ తేదీ ఉదయం పుష్కరాలు ప్రారంభమవుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుష్కరాలను ప్రారంభించనున్నారని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరణ, పుష్కర స్నానం తదుపరి స్వామి వారి దర్శనం, గోదావరి హారతి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారని అనంతరం టెంట్ సిటీ పరిశీలిస్తారని తెలిపారు. కాశీ పండితులతో ప్రత్యేకంగా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న ఈ పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని అన్నారు. కుంభమేళా వెళ్లలేని వారు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ 12 రోజుల విధులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. సరస్వతి ఘాట్ మెయిన్ ఘాట్ వద్ద భక్తులు పుష్కర స్నానాలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. భక్తులకు స్నానాల షవర్లు, బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిండ ప్రధాన కార్యక్రమాలు చేసేందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. స్టాళ్లు, టెంట్ సిటీ, డార్మెటరీ, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు తు.చ తప్పక విఐపి ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని కంట్రోల్ రూమ్ కి వచ్చిన సమస్యను తక్షణమే ఆయా శాఖల అధికారులు దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 50 మంది గజ ఈతగాళ్ళ నాటు పడవలతో పహారా కాస్తున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా 30 షటిల్ బస్సులు నడుపుతున్నామని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుష్కరవిధులు కేటాయించిన అధికారులకు రెండు షిఫ్టుల్లో విధులు కేటాయించామని అప్రమత్తంగా ఉండాలని, సమయానికి విధులకు హాజరు కావాలని తెలిపారు. ఎవరైనా గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధులు కేటాయించిన సిబ్బందికి భోజన, వసతి ఏర్పాటు చేస్తున్నామని సమయ పాలన పాటించాలని సూచించారు. స్విమ్మర్లు లైఫ్ బాయ్స్, జాకెట్స్ ధరించాలని గోదావరిలో ఏ ఒక్కరు మిస్ అయిన విధులకు ఇబ్బంది కలుగుతుందని అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయశాఖ డైరెక్టర్ వెంకటరావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

బోథ్, మే14(వుదయం ప్రతినిధి): నస్పూర్ మండలంలోని అభినవ కాలనీకి చెందిన కూసి తిరుపతి ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో రాసమల్లె గజానంద్, సయ్యద్ అమాన్ లను అరెస్టు చేసినట్లు మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ తెలిపారు.

ఈనెల 9న దొంగతనం జరగా 2వేల నగదు, 30 తులాల వెండి ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు దొంగలించినట్లు పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేసి విచారణ చేయగా నిందితులను అరెస్టు చేసినట్టు వెల్లడించారు.

# వడ్లకల్లాలకే పరిమిత మైన ఏసంగి ధాన్యం.?



జయశంకర్ భూపాలపల్లి మే 14(వుదయం ప్రతినిధి) వడ్లకల్లాలకే పరిమిత మైన ఏసంగి ధాన్యం అని పలువురు చంద్రుపల్లి గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామ0లో ఏసంగి ధాన్యం కల్లాలకే పరిమితం అయ్యాయి అని ధాన్యం కల్లాలకు వచ్చి సుమారు నెల రోజులు అయినా వాటిని పట్టించుకున్నవారే లేరని రైతులు వాపోతున్నారు.ఒక వైపు వర్షసూచనతో బిక్కు బిక్కు మంటున్నామని వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేదని ఏ క్షణానైనా వర్షాలు కురవచ్చని వాతావరణ శాఖ ప్రకటనలు చేస్తుందని రైతులు నష్టపోకుండా ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం కేటాయించిన రేటుకు ధాన్యం కోనుగోలు చేసి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# సుందరయ్య కాలనీలో ఎలుగుబంటి సంచారం




జన్నారం, మే 14(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో ఎలుగుబంటి సంచారంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఆ కాలనీ సమీపంలో అటవీ ప్రాంతం ఉంది.రాత్రి వేళల్లో ఎలుగుబంటి తమ కాలనీలోని ప్రధాన రహదారిపై తిరుగుతుండగా స్థానికులు వీడియో తీశారు. తమ కాలనీ పట్టణ శివారుకు మూలగా ఉంటుందని,రాత్రి వేళలో అటవీ జంతుల సంచారంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు వాపోయారు.ఎలుగుబంటిని బంధించాలని అటవీ అధికారులను వారు కోరారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

ఆదిలాబాద్, మే14(వుదయం ప్రతినిధి): కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆశన్న డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులతో కలిసి దేశవ్యాప్త సమ్మె పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ప్రభుత్వాలు కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు.

# 15, 16న స్పాట్ కౌన్సిలింగ్

భద్రాచలం, మే14(వుదయం ప్రతినిధి): పదో తరగతి పూర్తయిన గిరిజన విద్యార్థులకు ఈనెల 15, 16 తేదీలలో భద్రాచలం గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్, అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో బి. రాహుల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వర్షానికి తడిచిన ధాన్యం.. ఆదుకోవాలని వేడుకుంటున్నరైతులు

ములుగు, మే14(వుదయం ప్రతినిధి): అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొట్టుకుపోయింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం గోగుబెల్లి గ్రామంలో అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఊరవాగు ముంచేసింది. కొనుగోలు సెంటర్ల వద్ద సెంటర్ నిర్వాహకుల పర్యవేక్షణ లోపం, లోడింగ్కు సిద్ధంగా ఉన్న బస్తాలు మిల్లర్లు లోడ్ చేసుకోకపోవడమే కారణమని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. తమకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# వరదలో కొట్టుకుపోయిన వరి ధాన్యం

ములుగు, మే14(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలం గోగుపెల్లి గ్రామం వద్ద రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా జీడీ వాగు పొంగడంతో ఆరబోసిన ధాన్యం సుమారు 200 ఎకరాల మేరా కొట్టుకుపోయింది. కళ్ళ ముందే కొట్టుకుపోతుంటే కాపాడుకోలేని స్థితిలో వరి రైతులు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులను ఆదుకోవాలని కోరారు.

# విద్యార్థులను అభినందించిన మెదక్ ఎంపీ

మెదక్, మే14(వుదయం ప్రతినిధి):మెదక్ జిల్లాలో ఎస్ఎస్సి ఎగ్జామ్స్ మార్చ్ -25లో ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలలోని 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి బుధవారం సన్మానించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు అయన సూచించారు.

# ఘనంగా శంభాజీ మహారాజ్ జయంతి వేడుకలు

మక్తల్, మే14(వుదయం ప్రతినిధి): ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంబాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం మరికల్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ. శివాజీ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని మరాఠా సామ్రాజ్యాన్ని బలపరిచిన గొప్ప యోధుడు శంభాజీ మహారాజ్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

ఆందోల్, మే14(వుదయం ప్రతినిధి):ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని హైదరాబాద్ ఆర్జెడి విజయలక్ష్మి అన్నారు. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిఆర్పి శిక్షణను బుధవారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఎవో బాలయ్య, సీఎంఓ వెంకటేశం, ఎంఈఓ విద్యాసాగర్ పాల్గొన్నారు.

## పేటలో టిడిపి సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ



నారాయణపేట టౌన్ మే14(వుదయం ప్రతినిధి) తెలుగు దేశం పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులను బుధవారం ఆపార్టీ నాయకులు గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బిసి కాలనీలో కార్యకర్తలకు పంపిణి చేశారు. ఈసందర్భంగా టిడిపి పార్లమెంట్ ఆడహాక్ కమిటీ సభ్యులు రాములుయాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఓంప్రకాష్ ముదిరాజ్ గోపాల్ యాదవ్ లు మాట్లాడుతు పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలకు ఈ గుర్తింపు కార్డ్ 2సంవత్సరాలు వర్తిస్తుందని సభత్వం పొందిన కార్యకర్త ప్రమాదవశాత్తు లో మరణించినవారికి 5 లక్షల రూపాయలు పార్టీ ఆధ్వర్యంలో ప్రమాద బీమా అందించనున్నట్లు వారు తెలిపారు. నిరుపేద కార్యకర్తల పిల్లలకు ఉచిత విద్యా అయ్యే ఖర్చులను పార్టీ భరిస్తుందని అన్నారు. నియోజకవర్గం మండల పట్టణ కమిటీ లను త్వరలో ఎన్నుకుని తెలంగాణ లో రాబోయే మున్సిపల్, గ్రామ పంచా యతి ఎన్నికల్లో టిడిపి జెండా ఆవిష్కరిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో యాబన్న చౌదరి, వద్ది నారాయణ, మజర్, కమలమ్మ, ఉసెనప్ప, చిన్న యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వేలల్లో సంక్షేమ పథకాలు

**–ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం**
**–ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు మోసం చేశారు**
**–రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



మధిర మే 14 (వుదయం ప్రతినిధి) రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ప్రతి ఇంటికి వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గము ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసారు, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తాం అన్నారు. ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మిస్తున్నామని ఇళ్లకు 22,500 కోట్లు కేటాయించాం అన్నారు. అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్తు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల పుట్టి లేనివాడు అందజేశాం అన్నారు. రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో పెద్ద రోగం వస్తే ఇల్లు వాకిలి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. రాజు ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాం, ఆధారంగా కొత్త చికిత్సలను చేర్చాం రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న పెద్ద భరోసా ఇది అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం, అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాం అన్నారు. ఈ పాఠశాల నిర్మాణానికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పిల్లలు చదువుకుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ చేస్తున్నాం అన్నారు. 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీచేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రారంభించామని, జూన్ 2న సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు.

## సీతార హెూటల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల ముఖ్యసమావేశం.





మధిర మే 14 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల ను విజయవంతం చేయటానికి, కమిటీల నిర్వహణ వాటి పనితీరు ఎలా ఉండాలి అనే విషయంపై మధిర సితార హెూటల్లో చర్చించారు. ప్రతి ఒక్కరు వారితో చదువుకున్న స్నేహితులకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు గురించి తెలియజేసి ఎక్కువమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు హాజరయ్యేలా చేయగలరనీ కోరారు. ఈ కార్య క్రమంలో అద్దంకి విప్లవ కుమార్, కల్యాణం వెంకటేశ్వరరావు, మొండి తోక జయకర్, మల్లాది వాసు, మిరియాల వెంకటరమణ గుప్తా, బెజవాడ రవిబాబు, కరివేద వెంకటేశ్వర రావు, జాన్సీ,%న్రా% గ్యాన్ కల్యాణి, కమల, బోజెడ్ల అప్పారావు, గడ్డం రమేష్, పల్ల పోతు నరసింహ రావు, యడ్ల పల్లి శ్రీనివాస రావు, ముప్పా రామకృష్ణ, రంగి శెట్టి కోటేశ్వర రావు, పల్ల పోతు ప్రసాదరావు, సుంకర సీతారాం, నిరుకొండ మురళి పూర్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా జడ్జి సాయి రమాదేవిలి



హుస్నాబాద్ (వుదయం) మే: 14 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లో నెల రోజుల పాటు జరిగే హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో భాగంగా సిద్దిపేట్ జిల్లా జడ్జి కే సాయి రమాదేవి, హుస్నాబాద్ ఏ సి పి సదానందం, ఎస్ ఐ మహేష్ లు, అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు వేదమంత్రాలతో పూజలు జరిపించి అమ్మవారి తీర్థప్రసాదలు అందించారు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జడ్జి సాయి రమా దేవి ని ఘనంగా సన్మానించారు ధర్మకర్తలు పచ్చిమట్ల రాద, పూదరి శ్రీనివాస్ గౌడ్,పెరుమళ్ళ నర్సా గౌడ్,ముప్పడి రాజిరెడ్డి, గాజుల భగవాన్ నేత,దుద్దేలా శ్రీనివాస్,సావుల వెంకటస్వామి, బెక్కంటి రాజయ్య, శాత బోయిన శరభంద,రాజ్ యాదవ్,వీర రాజు ఆలయ అర్చక సిబ్బంది పి కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



మే 14 (వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని బుధవారం ఘనంగా చత్రపతి శివాజీ మహావీర్ ర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర ఆయన ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు బిజెపి మండల అధ్యక్షుడు వేణుగోపాల్ సమావేశంలో మాట్లాడుతూ అయినా గొప్ప ధైర్వంతుడని జ్ఞానవంతుడని కొనియాడారు మొదటి సామ్రాజ్యాన్ని స్థాపించారని ఆయన అన్నారు ఈ సమావేశంలో బిజెపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ రమేష్ తోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గవర్నర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్న దీప్తి



మే 14 (వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్ర పరిధిలోని రామకృష్ణయ్య పల్లిగ్రామానికి చెందిన రుక్కముల జయమ్మ రాఘవరెడ్డికి జన్మించిన దీప్తి కి రాజ్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో మంచి ఫలితాలు వచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు వారు మాట్లాడుతూ పై చదువులలో మంచి ఫలితాలు తెచ్చుకొని ఐఏఎస్ ఐపీఎస్ కావాలని వారు కోరారు

## మానవ హక్కుల నేత బుర్ర రాములు నివాళులు



వరంగల్ ఈస్ట్ మే 14 (వుదయం ప్రతినిధి) ప్రశ్నించే గొంతుక మానవ హక్కుల నేత ప్రొఫెసర్ డాక్టర్ బుర్ర రాములు 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన స్థానిక 38 వ డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమా- దామోదర్ యాదవ్, ప్రొ,,బుర్ర రాములు కుటుంబ సభ్యులు వివిధ సంఘాల నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## సింగరేణి ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణ

బెల్లంపల్లి,మే14 (వుదయం ప్రతినిధి) సింగరేణి ఆధ్వర్యంలో యువతీ, యువకులకు తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అధికార ప్రతినిధి (పర్సనల్ మేనేజర్) రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సింగరేణి సంస్థ ఉచిత శిక్షణ ఇవ్వనుందన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని సింగరేణి ప్రభావిత ప్రాంతాలు, భూనిర్వాసితులు, సింగరేణి సేవా సమితి సభ్యులు, స్వశక్తి సంఘాల మహిళలు నిరుద్యోగ యువతీ, యువకులు శిక్షణ పొందేందుకు అర్హులని అన్నారు. తేనెటీగల పెంపకం పట్ల శిక్షణ తీసుకునేందుకు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 30 వ తేదీ(30.05.2025) సాయంత్రం 5 గంటల లోపు గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ లో లిఖిత పూర్వక దరఖాస్తులను అందిచాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నం 9951214116 ను సంప్రదించాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులి



వర్దన్నపేట మే 14 (వుదయం ప్రతినిధి):మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాయపర్తి మండల పార్టీ యూత్ అధ్యక్షులు ముత్తడి సాగర్ రెడ్డి సమీప బంధువు సుజిత్ కుమార్ రెడ్డి – మంజు శ్రీ రెడ్డి వివాహం మాదుర్ రెడ్డి గార్డెన్స్ లో జరుగగా, కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొల్లపల్లి పురుషోత్తం కుమార్తె శిరీష ఈ వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొనీ నూతన వధూవరులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, మండల నాయకులు పూస మధు లేత ఆకుల రంగారెడ్డి వేణుగోపాల్ రెడ్డి సిలువేరు సాయి గౌడ్ , తాజా మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి కొమ్ము రాజు చందు రాము, కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



మధిర మే 14 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మధిర, నిదానపురం, రొంపిమల, సిద్ధినేని గూడెం, వంగవీడు, జిలుగుమాడు, దెందుకూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 6 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జహంగీర్, మాగం ప్రసాద్, కోట నాగరాజు, మైలవరపు చక్రి, ఎర్రగుంట రమేష్, బండారు నరసింహారావు, మెండెం ఎంకన్న, ఓబుల లక్ష్మారెడ్డి, జింకల కోటేశ్వరరావు, దూదేకుల జానీ మొదలగువారు పాల్గొన్నారు

## 20వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



మధిర మే 14 (వుదయం ప్రతినిధి) 20వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని %ఎఱబ% రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పేర్కొన్నారు. స్థానిక దెందుకూరు గౌడ హమాలీలతో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ శతాబ్ద కాలము గా కార్మిక వర్గం అనేక త్యాగాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడలుగా తీసుకొచ్చే వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. కోడ్ సామలు జరిగితే కార్మిక సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుందని కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చెందుతుందని ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారని కార్మిక శాఖ కూడా నెరవేరియం చేయబడుతుందని కార్మిక సంఘాలు శక్తి తగ్గే ఎనిమిది గంటల పని విధానం కోల్పోతుందని తెలిపారు. దేశం నాని పరిస్థితి అంతటినీ సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ప్రదేశంలో అసోసియేషన్లు 2025 మే 25 సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ పిలుపును తెలంగాణ రాష్ట్రంలోని అమలు చేసి సమ్మెలో పాల్గొని కార్మిక సంఘాలు శక్తి సామర్థ్యాలను నిరూపించాలని పేర్కొన్నారు. అదేవిధంగా మే 16వ తేదీన ఉదయం 9 గంటలకు స్థానిక మార్కెట్ యార్డ్ నుండి మే 20వ తారీకు జరిగిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించబడుతుందని , ఈ ర్యాలీ స్థానిక మార్కెట్ యాడ్ నుండి విజయవాడ రోడ్డు మెయిన్ రోడ్డు వైరా రోడ్డు మీద ఆత్కూర్ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో అన్ని కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా 20వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో %జఱబ% కన్వీనర్ పడకంటి మురళి, పోతురాజు హమాలీలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి




యాదాద్రి భువనగిరి / మే 14 వుదయం పతినిధి :- మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీ ఎన్నికల గడవు ముగిసి పదిహేను మాసాలు గడుస్తున్నా, నేటికి రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక పల్లెల్లో పాలన అస్థవ్యాస్తంగా ఉందని అన్నారు. గ్రామాలలో సర్పంచులు లేక పోవడంతో సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు ఒక్కరికి మూడు నాలుగు గ్రామాలకు ఇంచార్జ్ లుగా బాధ్యతలు అప్పగించడంతో గ్రామాలలో పారిశుధ్యం, మంచినీటి సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. రాజ్యాంగ సవరణ 73 ప్రకారం ప్రతి గ్రామ పంచాయితీకి తప్పనిసరిగా ఐదెండ్ల కొక సారి ఎన్నికలు నిర్వహించ వలసి ఉన్నా, బీసీ లకు 42/ శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసన సభలో ఆమోదించినప్పటికి కేంద్రం అంగీకరించలేదన్న సాకుతో, ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం చేయడం సరికాదని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి మండల స్పెషల్: ఆఫీసర్.శ్రీనివాసరావు



మధిర మే 15 (వుదయం ప్రతినిధి) కుటుంబంలో అమ్మాయి పుడితే పండుగ చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారుమధిర మండలం, ఖమ్మంపాడు గ్రామంలో బుధవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు ఖమ్మంపాడు గ్రామానికి చెందిన షేక్ అమీర్ మనీషా బేగం దంపతుల కుమార్తె షేక్ రైనాకు జన్మనివ్వగా వారి తల్లిదండ్రులకు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆమె ఇంటికి వెళ్లి మిఠాయి స్వీట్ బాక్స్ పండ్లు చిన్నారికి నూతన దుస్తులు అందించి తల్లిదండ్రులను సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధిరమండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు వారు, మాట్లుతూ ఆడపిల్ల పుట్టటం అదృష్టమని మా ఇంట్లో పుట్టిన ఆడపిల్లను మగ పిల్లోడుతో పాటు సమానంగా చూడాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వి ఐసిడిఎస్ సిపిడిఓ బాల త్రిపుర సుందరి, గ్రామ కార్యదర్శి ఏ అర్చన ఐసిడిఎస్ సూర్వైజర్లు కె జ్యోతి కుమారి, టి సుజాత కుమారి అంగన్వాడి టీచర్లు ఎం పద్మజ.పి సావిత్రి నాగలక్ష్మి పి కృపమ్మ ,ఆశ వర్కర్ నాగూర్ బి ఏఎన్ఎం భారతి, హెల్త్ సూపర్వైజర్ లంక కొండయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



రాయపర్తి మే14 (వుదయం ప్రతినిధి):మండలం,కొండూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల వెంకటయ్య కుమారుడు లింగాల అఖిల్– కళ్యాణి ల వివాహం, పానేషి తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనుసోథ్ భూమిక ప్రవీణ్ నాయక్ వివాహ మహెూత్సవ వేడుక వారి స్వగృహంలో జరగగా,ఈ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఝాన్సీ రెడ్డి వెంటబ్లాక్ అధ్యక్షులు జటోత్ హమ్యనాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటిరవీందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగల నర్సయ్య, ఐరెడ్డి నర్సింహ రెడ్డి, కుంట రమేష్,కనచనపెల్లి వణజరాణి,పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తునికి ఆకు సేకరణలో గాయపడిన వారికీ నష్ట పరిహారం అందించాలి

**–తుడుం దెబ్బ డిమాండ్‌లి**



కొత్తగూడ మే 14(వుదయం ప్రతినిధి ): వేసవి కాలం లో ఏజెన్సీ లో రెండో పంటగ భావించే తునికి ఆకు సేకరణలో ఇటీవల గాయపడిన వారికీ 5 లక్షలు నష్ట పరిహారం అందించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" డిమాండ్ చేస్తుంది.మండల కేంద్రంలో "తుడుం దెబ్బ" మండల అధ్యక్షులు పూనేం సందీప్ ఏర్పాటు చేసిన సమావేశానికి "తుడుం దెబ్బ" రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము పాల్గొని మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఆదివాసులు వేసవి కాలంలో "తునికి ఆకు" సేకరణని రెండవ పంటగా భావిస్తారు.ఇది మే నెలలో తునికి ఆకు సేకరించడం జరుగుతుంది. ఈ ఆకు సేకరించే క్రమంలో వారికి అడవిలో మృగాల నుండి ప్రాణ హాని ఉంటుంది. కావున వారు ఆకు సేకరణ సమయంలో గాయపడటం జరుగుతుంది. ఇటీవల ఉమ్మడి కొత్తగూడ మండల పరిధిలో తునికి ఆకు సేకరణలో భాగంగా కొత్తగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇద్దరు మహిళలు తునికి చెట్టు ఎక్కి ఆకు కొస్తున్న సమయంలో ప్రమాదవశాస్తూ కిందపడి గాయాలపాలు కావడం జరిగింది. అలాగే గంగారం మండలం కొడిశల మిట్ట గ్రామం లో ఒక యువకుడికి, మామిడి గూడెం గ్రామ%శీ% లో ఒక మహిళ కు అడవి దున్న ఎదురు పడి తీవ్రంగా గయా పర్చడం జరిగింది.ఆయా యూనిట్ల కాంట్రాక్టర్స్ అలాగే ప్రభుత్వం స్పందించి తునికి ఆకు సేకరణలో గాయపడిన వారికీ ఒక్కొక్కరికి 5 లక్షల రూ /- నష్ట పరిహారం అందించాలని ఈ సందర్భంగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మల్లెల రాము తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, చుంచ నరేష్, కుంజ సాయి తేజ, కుంజ ముకేష్, కోరం సతీష్, కోరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ షాప్ ప్రారంభం...

**–కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి మే 14 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నూతన రేషన్ షాపును ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు పేదవారు కూడా కడుపునిండా అన్నం తినాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియాన్ని పంపిణీ చేస్తుందన్నారు కావున ప్రతి ఒక్క లబ్ధిదారులు రేషన్ షాప్ ల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# హిందూ ఏక్తాయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ...

**–భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**
**–భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి**



కోరుట్ల మే 14 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తేదీ 22 5 2025 న చేపట్టబోయే హిందూ ఏక్తాయాత్ర వాల్ పోస్టర్ కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి లు భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈనెల 22వ తేదీన జరగబోయే ఈ కార్యక్రమానికి హిందువులందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల్ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు కంటే సత్యనారాయణ బండ అంజయ్య పిడుగు ఆనంద రెడ్డి గాంధారి శ్రీనివాస్ కథలాపూర్ మహేష్ నరేండ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి మల్యాల శ్రీకర్ కోరుట్ల రాజేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 91 మొబైల్ ఫోన్ల రికవరీ

**బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ**



నారాయణపేట టౌన్ మే14(వుదయం ప్రతినిధి) మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 91 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ ఆధారంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 91 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు.వాటి విలువ సుమారు 15 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదు అని, చోరీ అయిన మొబైల్ ఫోన్లను కొనడం అమ్మడం నేరమని ఎస్పి తెలిపారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 91 ఫోన్ లను నూతన టెక్నాలజీ సాయంతో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు.అందుకు ఐటి కోర్ టీమ్ నీ ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఎస్ఐ లు సునీత, రమేష్, నరేష్ , పోలీసు సిబ్బంది, మొబైల్ తీసుకున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులకు అన్నదానం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 14 (వుదయం ప్రతినిధి):తొర్రూర్ పట్టణంలో స్థానిక పాటిమీద ఆంజనేయు స్వామి ఆలయంలో హనుమాన్ భక్తులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ పరు పాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మండల బిఆర్ యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు చందు రామ్, కొమ్ము రాజు, ఎండీ యూసఫ్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ ఎర్రబెల్లి



రాయపర్తి మే 14 (వుదయం ప్రతినిధి):మండలం మహబూబ్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బిరెల్లి మహేందర్ అనారోగ్యం తో మృతి చెందగా వారి భౌతిక కాయానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసినివాళులర్పించి.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు మాజీ సర్పంచ్ గాదె హేమలత రవీందర్ రెడ్డి,గూడ రాజీ రెడ్డి, ఎండి యూసుఫ్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు పాల్గోన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



మేట్ పల్లి మే 14 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బద్దం తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను ఆత్మీయ పలకరింపు

**–భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్**



కోరుట్ల మే 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగినిపల్లి మాజీ ఉపసర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి నివాసంలో బుధవారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం సందర్భంగా వారి వివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు కోరుట్ల మండల బిజెపి అధ్యక్షులు పంచరి విజయ్ కుమార్ మెట్పల్లి పట్టణ బిజెపి అధ్యక్షులు బొడ్ల రమేష్ మెట్పల్లి మండల బిజెపి అధ్యక్షులు కొమ్ముల రాజు పాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



రాయపర్తి మే 14 (వుదయం ప్రతినిధి ):మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గబ్బెట పవిత్ర రాజేందర్ పసునూరి రజిత కేశవరెడ్డి లబ్ధిదారులకు పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిర్ర శ్రీధర్, చెడిపాక యాకయ్య, బచ్చలి యాకయ్య, గబ్బెట యాకయ్య , తదితరులు పాల్గొన్నారు

# క్వయిల్ పక్షుల పెంపకం పై రైతులకు శిక్షణ



కోరుట్ల మే 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విద్యాలయంలో పశువైద్య కళాశాల పశుగణన క్షేత్ర ఆధ్వర్యంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ సహకారంతో బుధవారం క్వయిల్ పక్షుల పెంపకం పై రైతులకు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ క్వయిల్ పక్షుల పెంపకం యొక్క ప్రాముఖ్యత వివరించి కరపత్రాన్ని ఆవిష్కరించి రైతులకు అందజేశారు అనంతరం పశుగణన క్షేత్ర సముదాయం విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ క్వయిల్ పక్షుల పెంపకం గ్రామీణ ప్రజలకు జీవనోపాధిగా ఎలా మలుచుకోవచ్చో క్వయిల్ పక్షుల మాంసం గుడ్ల ప్రాముఖ్యతను వివరించారు క్వయిల్ పక్షుల యజమాన్య పద్ధతులు గృహ నిర్వహణ దాణా నిర్వహణ వ్యాధులు వాటి నివారణ ఆచార్యులపై డాక్టర్లు సకారం కీర్తన సౌమ్య సుష్మ శిరీష రవికాంత్ సురేష్ లు తెలిపారు

# జర్నలిస్టు కాలనీలో హద్దు రాళ్లను తొలగించిన రెవెన్యూ సిబ్బంది.

**–ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు.**
**–బెల్లంపల్లి తహసిల్దార్ జోష్ణ**



బెల్లంపల్లి, మే14 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీ స్థలంలో కొద్ది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ప్లాటింగ్ చేసి హద్దు రాళ్ళను ఏర్పాటు చేయడంతో రెవెన్యూ అధికారులు బుధవారం తొలగించారు. వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజుల కిందట జర్నలిస్టు కాలనీ లోని స్థలంలోకొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా సిమెంటు పోల్స్ పాతిస్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ (టేకుబస్తి) అధ్యక్షుడు కారుకూరి సదానందం ఆధ్వర్యంలో సభ్యులు జర్నలిస్టు కాలనీకి వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానిక ఎమ్మెల్యే తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి విషయాన్ని వివరించి స్థలాన్ని రక్షించి అర్హులైన జర్నలిస్టులకు సంబంధిత స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి తహశీల్దార్ జోష్ణ, ఆర్ఐ మురళీదర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది జర్నలిస్టు స్థలంలో పాతిన సిమెంట్ పోల్స్ ను తొలగించారు. ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి జర్నలిస్టు కాలనీ స్థలాన్ని రక్షించినందుకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జోష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా హామీ హెచ్చరించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సదానందం మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలికితీస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సురభి ఫౌండేషన్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు...

**వాటర్ ప్లాంట్ ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్**





మెట్ పల్లి మే 14 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామం పార్టీ మీద తండా ప్రజలు తాగునీటి సమస్య గురించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఇందుకు స్పందించిన సురభి నవీన్ కుమార్ సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఫిల్టర్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సురభి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ద్వారా స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన ఫిల్టర్ వాటర్ అందజేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు మెట్పల్లి మండల బిజెపి అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ భోగ గంగాధర్ మాజీ సర్పంచ్ లు ఇల్లెందుల శ్రీనివాస్ మారంపల్లి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ మంక్తు నాయక్ వి డి సి చైర్మన్ బాణావత్ దర్శి నాయక్ వైస్ చైర్మన్ గణేష్ నాయక్ బూత్ అధ్యక్షులు హ్యాపావత్ రాజు బాణావత్ దేశాయ్ రవి సురేష్ రెడ్డి మహేష్ సాయి రెడ్డి భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు స్థానిక ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన.

**–కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి మే 14 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బుధవారం పరిశీలించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తుందని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే అందుకు నిదర్శనమన్నారు లబ్ధిదారుల ఖాతాల్లో త్వరలోనే బిల్లులకు సంబంధించిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వేస్తుందన్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కనీసం గ్రామానికి 10 ఇండ్లు కూడా మంజూరు చేయలేదని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక గ్రామానికి సుమారు 150 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిర ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు...

**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**–నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు...**
**–కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి...**
**–ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు...**
**–జగిత్యాల మండలం చలిగల్ ఏఎంసి జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ...**
**–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మే 14(వుదయం ప్రతినిధి) జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని స్పీడ్ అప్ వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు బుధవారం జగిత్యాల రూరల్ మండలం చలిగల్ ఏఎంసి జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి జగిత్యాల మండలం బాలపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు ఉండాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తున్నామని ప్రతిరోజు మిల్లులకు రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 శాతం తేమ రాగానే కాంటా వేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డిఎస్ఓ డిఎం తహసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

## –భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి






నారాయణపేట టౌన్ మే 14(వుదయం ప్రతినిధి) పేదరికం కారణంగా చదువుకు దూరమవుతున్న విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన పరీక్షా ఫలితాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇంటర్మీడియట్ లో 989/1000 మార్కులు సాధించిన నారాయణపేట అశోక్ నగర్ కు చెందిన కే.హనుమంతు కుమార్తె కే.పావనికి రూ.25వేలు, ఇంటర్మీడియట్ లో 958/1000 మార్కులను సాధించిన సింగారం గ్రామానికి చెందిన బి.కనకప్ప కుమారుడు బి.భరత్ కు రూ.20వేలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 469/470 మార్కులను సాధించిన దామరగిద్ద గ్రామానికి చెందిన పీఈటీ వెంకటేష్ కుమార్తె అక్షయకు రూ.25వేలు, 10వ తరగతిలో 566/600 మార్కులను సాధించిన వందరగుట్ట తాండకు చెందిన ఆటోడ్రైవర్ బాలునాయక్ కుమార్తె హరిషకు రూ. 20వేలు, 10వ తరగతిలో 566/600 మార్కులను సాధించిన బాపునగర్ కు చెందిన బుల్లెట్ సూరి కుమారుడు కార్తీకేయకు రూ.25వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం కారణంగా చదువులకు దూరం అవుతున్న పేద విద్యార్థినీ విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. పేదరికంతో బాధపడుతూ పాఠశాలలు, కళాశాలల ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న ఎంతో మంది విద్యార్థులకు ఫీజులను చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. చదువుకునే ఆసక్తి ఉండి ఫీజులు కట్టలేక చదువుకు దూరం అవుతున్న వారికి సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, వై.సంతోష్, జేవీ.రావు, అశోక్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, అఖిల్, నందుకుమార్, వెంకటరావు, మన్నె గోపాల్, విద్యార్థుల కుటుంబ సభ్యులు బడీడు పిల్లలను బడిలో చేర్పిద్దాం: రాజ్ కుమార్ రెడ్డి పేదరికం కారణంగా విద్యకు దూరమవుతున్న బడేడు పిల్లలను బడిలో చేర్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుండి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. చదువుకు దూరమయ్యే బాలల వివరాలను సేకరించి వారిని పాఠశాలల్లో చేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# మల్లూరు సతీమణి ను పరామర్శించిన సీఐటీయూ రాష్ట్ర నేత చలమాల



వేంసూరు,మే14(వుదయం ప్రతినిధి ) ఖమ్మం జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు,వేంసూరు మండల కార్యదర్శి,సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఇటీవల అనగా మే 11 న మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో తమ నివాస గృహంలో ప్రమాదవశాత్తు ఎడమ కాలు మెలి తిరిగి కింద పడిపోగా కాలు వాపు వచ్చి నడవలేని దుస్థితి ఏర్పడింది.దీంతో వైద్యులు సర్జరీ చేయాలని,ప్లేట్స్ అమర్చాలని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లేక హైదరాబాద్ కు తీసుకువెళ్లాలని సూచించారు.మల్లూరు ఆర్థిక పరిస్థితి బాగోలేక మెరుగైన వైద్యం అందించే స్థితి లేక పోయింది. విషయం తెలుసుకున్న సిఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు,సీపీఐ (ఎం) ఖమ్మంజిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు బుధవారం మల్లూరు సతీమణి ను స్వయంగా కలసి పరామర్శించారు. అధైర్య పడవద్దని సిపిఎం,సిఐటియు లు అండగా ఉంటాయని పై కమిటి నేతలతో చర్చించి సహకారం చేస్తామని కామ్రేడ్లు హామీ ఇచ్చారు.విఠల్ తో పాటు సత్తుపల్లి డివిజన్ సీపీఎం కమిటి సభ్యులు పెనుబల్లి మండల సీపీఎం కార్యదర్శి,గాయం తిరుపతిరావు,పెనుబల్లి మండల కమిటి సభ్యులు తడికమళ్ళచిరంజీవి, మర్లపాడు గ్రామ సీపీఎం కార్యదర్శి దంకర శ్రీను తిరునగరి సూర్యం లు వున్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



కాసిపేట మే 14 (వుదయం విలేకరి) మందమర్రి ఏరియాలోని కాసిపేట 1 ఇంక్లైన్ గని లో జేఏసీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సింగరేణి లో ఈనెల 20 వ తేదీన జరగనున్న సమ్మెను విజయం చేయడానికి బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్ లో జేఏసీ ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి సిఐటియుసి టీబీజీకేఎస్ అన్ని సంఘాల యూనియన్ ప్రతినిధులందరు పాల్గొన్నారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రంగ సంస్థలు మూసివేస్తూ,ప్రవేటుకు అప్పచెపుతూ బొగ్గు గనులు బడా పారిశ్రామిక వేత్తలకు అప్పచేప్పి.అదాని, అంబానీలకు మేలు చేసేందుకే పని చేస్తుందని అన్నారు.సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఐ ఎన్ టి యు సి కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్ మాట్లాడుతూ మే 20వ తారీకున జరగబోయే సమ్మెను విజయవంతం చేయలని,ఢిల్లీ వేదికగా జరిగిన రైతుల పోరాటాలను ఆదర్శంగా తీసుకొని సింగరేణి కార్మికులు బిజెపి పై తిరుగుబాటు చేయలని,20 తేదీన అందరూ ఉద్యోగులు అధిక సంఖ్య లో సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని, సమ్మెను భారీ విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు వైస్ ప్రెసిడెంట్ వెంకట స్వామి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు చట్టాలను మారుస్తూ 44 చట్టాలను 4 కోడ్ లుగా చేసి కార్మిక వర్గాలను బజారున వేసేందుకు పనిచేస్తుందని,రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలయడమే బిజెపి ప్రభుత్వం చేస్తున్న పని అని అన్నారు. టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ నైరి శంకర్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ, రాజేందర్,సురేష్, ఐ ఎన్ టి యు సి నాయకులు సోగాల కన్నయ్య,రాజ్ కుమార్,ఫిట్టర్ సంపత్,రాజేశం, టీబీజీకేఎస్ నాయకులు చోల్లంగి శ్రీనివాస్,అబ్దులుద్దీన్,రమేష్,సతీష్, సిఐటియు నాయకులు దెబ్బేటి తిరుపతి, శ్రీధర్,రమేష్, దినేష్,అశోక్,శ్రీహరి,రవి,లింగయ్య,శంకర్ రాజ్ కుమార్,ఉద్యోగులు పాల్గొన్నారు

# సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్.



జయశంకర్ భూపాలపల్లి మే 14(వుదయం ప్రతినిధి) 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ తెలిపారు బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని, పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో. మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల మే 14 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు చిలువేరి మల్లేష్ మేనల్లుడు వివాహ వేడుకలు కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్ లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు మెట్పల్లి మండల బిజెపి అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ పట్టణ బిజెపి అధ్యక్షులు బొడ్ల రమేష్ కోరుట్ల పట్టణ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కలమడుగు ఆయుష్మాన్ సబ్ సెంటర్ కు ప్రతిష్టాత్మక గుర్తింపు




జన్నారం, మే 14 (వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్ కు ప్రతిష్టాత్మక నేషనల్ క్వాలిటీ అసురెన్స్ సర్వీస్ గుర్తింపు లభించింది.బుధవారం రోజున ఆ సబ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్. హెచ్.ఎమ్ జిల్లా మేనేజర్ రాజకుమారి పాల్గొని సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రశాంతి, వైద్య సిబ్బంది గంగాదేవి, రాంబాబు, పోచయ్య, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు భక్తి భావాన్ని కలిగి ఉండాలి



జన్నారం, మే 14 (వుదయం విలేకరి) ప్రజలు భక్తి భావాన్ని కలిగి ఉండాలని శ్రీ గాయత్రి విశ్వకర్మ శారదా దేవి పీఠాధిపతులు చంద్రమౌళీశ్వర స్వామి అన్నారు.జన్నారం మండలంలోని కొత్తూరు పల్లి గ్రామంలో గ్రామ దేవతలు శ్రీ పోచమ్మ పోతురాజు మహాలక్ష్మి భూలక్ష్మి నాభిశిల (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

# జన్నారంలో ఐటీడీఏ పీవో సుడిగాలి పర్యటన



ఖానాపూర్, మే 14(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని ఆదివాసి, గిరిజన గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా ఆదేశించారు.బుధవారం జన్నారంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ కార్పొరేషన్ కు వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టి కార్పొరేషన్ రుణాల కోసం ఆన్లైన్లో 579, మాన్యువల్ గా 470 దరఖాస్తులు వచ్చాయని ఆమెకు అధికారులు తెలిపారు. అలాగే గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఉమర్ షరీఫ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల సాగుకై ఆసక్తి చూపాలి



జన్నారం, మే14(వుదయం విలేకరి) ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతులకు మేలు జరుగుతుందని జన్నారం మండల వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులు సూచించారు.బుధవారం మండలంలోని పోన్కల్ శివారులో మిక్కిలినేని రాజశేఖర్ అనే రైతు పొలంలో వేసిన ఆయిల్ ఫామ్ తోటలను వారు పరిశీలించారు.ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తుందన్నారు.పూర్తి వివరాల కోసం స్థానిక ఏఈఓను సంప్రదించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఓ సంగీత, ఏఈఓ త్రిసంధ్య, రైతులు పాల్గొన్నారు.

# ఝాన్సీ కంటోన్మెంట్ ఆర్మీ జాయింట్ కమాండింగ్ ఆఫీసర్ గా మెట్పల్లి వాసి ప్రమోట్...



మెట్ పల్లి మే 14 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణానికి చెందిన ఆకుల లక్ష్మి నర్సయ్య దంపతుల పెద్ద కుమారుడు ఆకుల ఆనంద్ 2005 సంవత్సరంలో ఆర్మీలో చేరి గత 20 సంవత్సరాలలో అంబాల ఢిల్లీ జమ్మూ కాశ్మీర్ ఝాన్సీ హర్యానా చండీగఢ్ లేహ్ లద్దాక్ ఝాన్సీలో వివిధ హోదాలలో పనిచేసే బుధవారం ఝాన్సీ ఆర్మీ కంటోన్మెంట్ జాయింట్ కమాండింగ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందారు ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఎంతో సంతోషపడ్డారు అంతేకాకుండా మన ప్రాంతవాసి ఆర్మీలో ఉన్నత స్థానం పొందడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు ఒక సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కష్టపడి ఈ స్థాయికి రావడం ఎంతో గొప్ప విషయమని ఇలాంటి వారిని చూసి స్థానిక యువకులు ఆదర్శంగా తీసుకొని దేశ సేవకు ముందుకు రావాలని పలువురు పిలుపునిచ్చారు ఇక వీరి కుటుంబ విషయానికి వస్తే తల్లిదండ్రులు ఆకుల లక్ష్మి నర్సయ్య మామూలు రైతులు నిరక్షరాసులు అయినప్పటికీ వారి సంతానాన్ని ఎంతో కష్టపడి చదివించారు వీరి కుమార్తె ఆకుల మంజుల ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పెద్ద కుమారుడు ఆనంద్ ఆర్మీ ఆఫీసర్ చిన్న కుమారుడు ఆకుల ప్రవీణ్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. కష్టపడి పిల్లలను ఈ స్థాయికి తీసుకువచ్చిన వారి తల్లిదండ్రులను పలువురు అభినందించారు

# పుట్ట మధు ప్రోత్బలంతో పదవులు అనుభవించి ఇప్పుడు విమర్శల



జయశంకర్ భూపాలపల్లి మే 14(వుదయం ప్రతినిధి) మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ప్రోత్బలంతో పదవులు అనుభవించి ఇప్పుడు మధు పై విమర్శలు చేయడం చరిత్ర క్షమించదు టిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో కొనసాగుతూ పుట్ట మధు చల్లని చూపుతో అధికారిక పదవులు అనుభవించి నేడు స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి పుట్ట మధుపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ నాయకుల తీరుపై మండిపడ్డారు మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మొన్నటి వరకు పుట్ట మధు నీడన అధికారిక పదవులు అనుభవించి ఎన్నికల సమయంలో పార్టీలు మారి ఇప్పుడు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న పుట్ట మధుపై ఆరోపణ చేయడం సిగ్గుచేటని, పుట్ట మధును విమర్శించే ముందు ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని అదేవిధంగా స్థానిక మంత్రి పరిపాలనపై ప్రశ్నిస్తే ప్రజలు హర్షిస్తారని హితాబు పలికారు శ్రీధర్ బాబు మెప్పుకోసం పుట్ట మధుపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడీ కార్డ్స్, ఇన్సూరెన్స్ పత్రాన్నీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట మే 14 (వుదయం ప్రతినిధి):హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహాల్ ,వర్ధన్నపేట నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పుట్ట తిరుపతి ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని మండలాల కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్, ప్రమాదభీమా 3 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పత్రాన్నీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని అలాగే ప్రతిపక్షాలు చేసే కుట్రలను, అబద్ధాలను తిప్పికొడుతూ ప్రజలకు పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోఆర్డినేటర్లకు పలు సూచనలు సలహాలు ఎమ్మెల్యే చేశారు.

# కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా మంచినీళ్ల దుర్గయ్య నియమకంపై హర్షం



జయశంకర్ భూపాలపల్లి మే 14(వుదయం ప్రతినిధి) కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం సరస్వతి పుష్కరాల సందర్భంగా ఉత్సవ కమిటీ డైరెక్టర్ గా నియామకమైన మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య నియమకంపై పలువురు కాంగ్రెస్ నాయకులు దళిత సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు బుధవారం కాలేశ్వర దేవస్థానంలో ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం అనంతరం డైరెక్టర్గా నియమితులైన దుర్గయ్యను మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షులు లేతగారి రాజబాబు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సత్తమ్మ తోపాటు పలువురు నాయకులు సాల్వలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా దేవస్థానం డైరెక్టర్ గా నియమితులైన దుర్గయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత దశాబ్దాలుగా సేవలందించినందుకు మంత్రి శ్రీధర్ బాబు శ్రీ పదా ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు నా సేవలను గుర్తించి పార్టీ లో అనేక పదవులకు అవకాశాలు కల్పించి నిన్నటి వరకు సర్పంచ్ గా ఎంపీటీసీగా అవకాశాలు కల్పించి ఇప్పుడు కాలేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా కాలేశ్వరుని తోపాటు భక్తులకు సేవలు అందించే అవకాశాన్ని కల్పించిన మంత్రి శ్రీధర్ బాబుకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి రుణపడి ఉంటాను అని అన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, గౌరవ ఎమ్మెల్యే శ్రీ జారేకు

## ధన్యవాదాలు తెలియజేసిన మొద్దులగూడెం గ్రామస్తులు



ఏప్రిల్ 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమంలో భాగంగా ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని సాగునీటి వనరుల అభివృద్ధి కార్యక్రమంలోగత నెలలో మొద్దులగూడెం పంచాయతీ లో గల పెద్ద చెరువు మరియు చింతల చెరువు అలుగుల పుడికతీత పనులకు శంకుస్థాపన చేసి అలుగులను బాగు చేపించినదుకు మొద్దులగూడెం గ్రామ ప్రజలు, ఆ చెరువుల క్రింద సాగు చేసుకునే రైతుల తరుపున అశ్వారావుపేట శాసనసభ్యులు మన అందరి ప్రియతమ నాయకులు గౌరవనీయులు జారె ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోరంపూడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ చెరువుల మరమ్మతులు చాలా ముఖ్యమైనవి, సరైన నిర్వహణ లేకపోతే అవి క్షీణించిపోతాయి, కాలక్రమేణా చెరువుల్లో పేరుకుపోయిన మట్టి, ఒండ్రు మరియు ఇతర వ్యర్థాలను తొలగించడం పూడికతీత ముఖ్య ఉద్దేశం,ఇది నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది,గట్ల మరమ్మత్తు చెరువు గట్లు బలహీనపడటం, లేదా కోతకు గురైనప్పుడు వాటిని సరిచేయడం మరియు బలోపేతం చేయడం సంతోషకరమైన విషయం, తూములు మరియు కాలువల మరమ్మత్తు నీటిని విడుదల చేయడానికి మరియు సరఫరా చేయడానికి ఉపయోగించే తూములు మరియు కాలువలు పాడైతే వాటిని బాగు చేయడం, మరమ్మతులు చేయటం శుభ పరిణామం, ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు మరియు శ్రీ ఏకులపోతమ్మ తల్లి గుడి చైర్మన్ దొడ్డ నరేష్ , బొంతు రాజశేఖర్ , మరియు గణపా రాము , రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల నడుమ డీల్ కుదిరింది.. నాయకుల నడుమరాజీ జరిగింది..

**-సోనియమ్మ మాట నిలబెట్టుకుంది..**
**-కాలం చెల్లిన కమ్యూనిజానికి ఈ దేశంలో స్థానం లేదు**
**-దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ 'తిరంగా యాత్ర'లో భాగస్వాములు కావాలి**
**-బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**



హైదరాబాద్ మే 14 (వుదయం ప్రతినిధి) బీ పార్టీల నడుమ డీల్ కుదిరింది.. నాయకుల నడుమరాజీ జరిగింది..సోనియమ్మ మాట నిలబెట్టుకుందని,బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. బుదవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు కేసీఆర్ మాట నిలబెట్టుకోవడానికి బీఆర్ఎస్ %-% కాంగ్రెస్ విలీనం తప్పదన్నదే స్పష్టమవుతోందన్నారు. ఇది జూన్ 2 తర్వాత జరుగుతుందా, లేక డిసెంబర్ 9 తర్వాతనా అన్నదే ప్రశ్న..!బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు ఇటీవల చేసిన "కేటీఆర్ నేతృత్వంలో పనిచేస్తున్నాను" వ్యాఖ్యపై స్పందిస్తూ, గత పదేళ్ల పాలనంతా కేసీఆర్ ఆధ్వర్యంలో సాగిందనేది స్పష్టంగా ఉండగా, ఇప్పుడు అకస్మాత్తుగా ఈ ప్రకటన ఎందుకు వచ్చిందన్నది సమాజం ఎదురుచూస్తున్న అంశమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ పేర్కొన్నారు. ఒకవైపు రాజీ జరిగింది. సోనియమ్మ మాట నిలబెట్టుకుంది. ఇక మిగిలింది విలీనమే తరువాయి. అక్కడ నుంచి ఏం చేయాలనేటువంటి వ్యవహారంలో భాగంగానే డీల్ కుదిరిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూన్ 2 లేదా డిసెంబర్ 9 తర్వాత బీఆర్ఎస్ %-% కాంగ్రెస్ పార్టీల విలీన ప్రక్రియ తథ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మార్పు కూడా జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కవిత కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ న్యాయవాదిని రాజ్యసభకు పంపడం, రెండు పార్టీల మధ్య అంతర్గత ఒప్పందాన్ని స్పష్టంగా చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత క్రమంలోనే వివిధ కేసుల్లో విచారణ కమిటీలు మందకొడిగా ఎలా సాగుతున్నాయో ప్రజలందరు చూశారు.బీఆర్ఎస్ పాలనలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనూ సంక్షేమ పథకాలు సామాన్యులకు చేరకపోవడం బాధాకరమని విమర్శించారు. గ్రామ సభల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడం వల్ల పథకాలు లక్ష్యాన్ని అందుకోవడం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో రాజకీయ నేపథ్యం లేనివారిని, పేదలను, దివ్యాంగులను ఉపేక్షించడం దురదృష్టకరమని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వంలోనూ పథకాల అమలుపై న్యాయ విచారణ జరగాలని బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. మరోవైపు చూస్తే.. అప్పటి పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో... ఇప్పటి 15 మాసాల కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల అమలు ఏ గ్రామపంచాయతీలో లేదా నగరంలో లేదా జిల్లాలో ... గ్రామ సభల యొక్క ఆధారంగా ఎంపిక జరగడం లేదు.దీంతో చిట్టచివరి పేదవాడికి, నిజమైన అర్హులకి, బీదలకు ప్రభుత్వ పథకాల ఫలాలు చెందకుండా, చేరకుండా.. వీరి రాజకీయ నిర్ణయాల వల్ల అప్పుడు వాళ్లకు (బీఆర్ఎస్) చెందినవాళ్లకు.. ఇప్పుడు వీళ్లకు (కాంగ్రెస్) చెందినవాళ్లకే దక్కుతున్నాయి.గత బీఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఖచ్చితంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక విషయంలో ముమ్మాటికీ న్యాయ విచారణ జరిగితీరాలి.ప్రతి సంక్షేమ పథకం రూపకల్పన, నిర్మాణంలో .. కేంద్ర నిధులు, రాష్ట్ర నిధులు ఉంటాయి. కాబట్టి విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది. భారత్ అనుకున్న లక్ష్యాలను అతితక్కువ కాలంలో సాధించడంతో పాటు ప్రపంచ దేశాల్లో పాకిస్థాన్ ను మరోసారి ఏకాకిని చేసిన చరిత్ర భారత ప్రధాని నరేంద్ర మోదీ గారిది.దాంతో పాటు ఈ ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, తూటాకు మిస్సైల్ తో ధీటుగా సమాధానం చెబుతామని పాకిస్థాన్ ను హెచ్చరించారు.ప్రపంచ దేశాలు భారత్ కు బాసటగా నిలుస్తుంటే.. భారతదేశంలోని కమ్యూనిస్టు పార్టీలు మాత్రం మొక్కుబడిగా మొట్టికాయలు కొట్టినట్లుగా ఉగ్రవాదాన్ని తప్పుబట్టారే గాని, ఒక్కసారి కమ్యూనిస్టుల సమావేశాలు, కౌన్సిల్ సమావేశాల్లో కూడా ఉగ్రవాదాన్ని అణచివేయాలని, ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ ప్రేరేపిస్తున్న దేశాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తీర్మానం చేసినపాపాన పోలేదు.మొదటినుంచి దౌత్య పరంగా బంధించాలని అడిగారు. పెహల్గామ్ ఉగ్రవాద ఘటన కారకులను అణచివేయాలని, మట్టుబెట్టాలని, శిక్షించాలని ఒక్క కమ్యూనిస్టు నాయకుడు మాట్లాడలేదు.త్రిపురలో కమ్యూనిస్టు పార్టీ తిక్క అణచివేసినా, కేరళలోఖతం చేసినా, బెంగాళ్ లో భాజా బజాయించినా.. దేశంలో కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని అనేక సందర్భాల్లో పౌరులు తీర్పునిచ్చినా ఇంకా వాళ్ల బుద్ధిమారడం లేదు.అంతర్జాతీయవాదమే తమ విధానం అనేలా రష్యాకి దాసోహమనడం, చైనాకి బాసటగా ఉండటం, వియత్నాం కోసం జెండా ఎత్తేటువంటి చర్యలు ఇప్పటికైనా కమ్యూనిస్టులు మానుకోవాలి.ఒక రాజకీయ పార్టీ.. తన పార్టీ విస్తరించాలని, తాను నాయకత్వం వహించాలని ప్రజల ముందుకు రావాలి. కాని కమ్యూనిస్టుల ఆలోచన అలా లేదు. కేవలం బిజెపి విమర్శించాలి, బిజెపిని ఓడగొట్టాలి అనేదానిపైనే కమ్యూనిస్టులు చర్చలు, తీర్మానాలు, నిర్ణయాలు చేసి మద్దతు కూడగట్టినా కమ్యూనిస్టు పార్టీలను బంగాళాఖాతంలో కలిపింది బిజెపినే.ఇప్పటికైనా అవాకులు, చెవాకులు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం.అంతర్జాతీయ వాదాన్ని వీడి, ప్రధాన జాతీయ జీవన స్రవంతిలో కలవండి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టాలని తీర్మానించండి.ఓవైపు దేశమంతా ఉగ్రవాదాన్ని మట్టుబెట్టడం కోసం ముందడుగు వేయాలని కోరుతుంటే... సమాజంలో హత్యలే మార్గమని, హత్యల ద్వారానే సమసమాజం ఏర్పడుతుందని భావించే వ్యక్తుల కోసం ప్రతిరోజు మాట్లాడటం కమ్యూనిస్టులకు పరిపాటిగా మారింది.కాలం చెల్లిన కమ్యూనిజానికి ఈ దేశంలో స్థానం లేదు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రశంసిస్తూ, పాక్‌ను ప్రపంచ దేశాల ముందు ఒంటరిగా నిలబెట్టేలా భారత్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. దేశ భద్రత విషయంలో కూడా కమ్యూనిస్టు పార్టీలు స్పష్టత లేకుండా, మౌనం పాటించడం, విదేశీ నినాదాల వెంట నడవడం తగదన్నారు. కమ్యూనిస్టుల కాలం గడిచిపోయిందని విమర్శించారు. కుల, మత, ప్రాంతీయవాదాలకు భిన్నంగా దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ 'తిరంగా యాత్ర'లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాబట్టి అటక్ నుంచి కటక్.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుల, మత, ప్రాంతాల భేదాలను వీడి.. తిరంగా యాత్రను ఆహ్వానించి, పాల్గొనాలి.

# మాతృ ప్రేమ యొక్క గొప్పదనాన్ని అంతర్జాతీయ స్థాయిలో వెబ్సైట్ ద్వారా ప్రచారం

**పైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ చైర్మన్ నవీన్ పామిడి**



తిరుపతి మే 14 (వుదయం ప్రతినిధి)బీమాజీ మంత్రి, మాజీ సిడబ్లుసి సభ్యురాలు లక్ష్మీ దేవమ్మ జ్ఞాపకార్థం మాతృదేవోభవ సత్సంగ్, ఆదిలీల ఫౌండేషన్, సంఘమిత్ర అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు తిరుపతి లోని యూత్ హాస్టల్ లో ఘనంగా జరిగిన సందర్భంగా ప్రత్యేక ఆహ్వాని తులు గా విచ్చేసిన పైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ చైర్మన్ నవీన్ పామిడి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో మాతృప్రేమ యొక్క గొప్పతనాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లి ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంచాలని దానికి గాను పైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ ద్వారా "%ఒఒఒ ఎఫ్‌తీబంవజశీఎష్టుజు. అఅ% " అనే వెబ్సైట్ ని ఉచితం గా తయారుచేసి మాతృదేవోభవ సత్సంగ్ కి బహుకరిస్తున్నట్లు ప్రకటిస్తూ " %ఒఒఒ.ఎఫ్‌తీబంవజశీఎష్టుజు. అఅ% " వెబ్సైట్ ను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ యమ్.యల్. ఏ. సుగుణమ్మ యోగేష్ ప్రభు స్వామీజీ లక్ష్మీదేవి అవార్డ్ లను ఆదర్శ మాతృ మూర్తులకు ప్రధానం చేశారు మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షులు కె. బి. శ్రీధర్ మాట్లాడుతూ మాతృ ప్రేమ తో సేవ నినాదంతో మాతృ ప్రేమ యొక్క గొప్పదనాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఆది లీల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా దివ్యాంగురాలు అయినప్పటికీ సమాజానికి ఎంతో సేవ చేస్తున్న మాతృదేవోభవ సత్సంగ్ చీఫ్ జనరల్ సెక్రటరీ ఉదయలక్ష్మి గారిని ఘనంగా సత్కరించారు అమరావతి టీటీడీ మృదంగ ఆర్టిస్ట్ ఆధ్వర్యంలో, సామాజిక వేత్త రమేష్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ,సాయి సేవా సమాజ్ ప్రెసిడెంట్ సుధాకర్ గుప్తా , వికె ఫౌండేషన్ చైర్మన్ మణికంఠ మాతృదేవోభవ సత్సంగ్ జాతీయ కల్చరల్ సెక్రటరీ డాక్టర్. అంజనీదేవి. గోగిరెడ్డి , ఏపీ తెలంగాణ రాష్ట్రాల సెక్రెటరీ కనకదుర్గ అధికార ప్రతినిధి నవీన రాణి, తిరుపతి యువజన నాయకుడు మునిరెడ్డి, ఆఫీస్ ఇంచార్జ్ నందికొండల్ రావ్. సేవాద విభాగం జాతీయ కార్యదర్శి సామాజికవేత్త నాగేంద్ర, యువజన అధికార ప్రతినిధి సంజీవ్ తివారి తదితరులు పాల్గొన్నారు. ఎ ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులచే జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరూ హర్షించారు.

# ప్రభుత్వ పథకాలే వృద్ధులకు ఊతకర్ర

**-సర్కారుకు గుట్టమండల టాస్కా విజ్ఞప్తి**
**-జంగంపల్లి, రాళ్ళజనగాం లలో ఫ్లెక్సీ పోస్టర్ల ఆవిష్కరణ**
**-వృద్ధులను ఆదుకోవాలని ముదుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి విజ్ఞప్తి**



యాదగిరిగుట్ట, మే 14 (వుదయం ప్రతినిధి): కుటుంబ సభ్యుల తోపాటు ప్రభుత్వ పథకాలు తోడైతే వృద్ధులకు ముసలితనం భారంగా మారబోదని , అన్ని విధాలుగా వయోజనులను ఆదుకోవాలని యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) అధ్యక్షుడు ముదుంబై జయమోహనా చార్య, ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి పభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని జంగంపల్లి, రాళ్లజనగాం గ్రామాల్లో డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, చంద్రయ్య గౌడ్, వెలిశాల బ్రహ్మచారిలతో కూడిన టాస్కా బృందం చట్టం పై వృద్ధుల్లో అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో, రైళ్లలో వృద్ధులకు చార్జీలో రాయితీ ఇవ్వాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని, యాదగిరిగుట్ట లో 150 పడకల ఉచిత వృద్ధాశ్రమం నిర్మించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జంగంపల్లి లో పసుపునూరి జగన్నాథం, అందెల శ్రీరాములు, మాటూరి నర్సింహులు, ఆకుల పుష్పమ్మ, అందెల గురువమ్మ, పెంటమ్మ, గుండ్ల మల్లారెడ్డి, అరిగే యాదగిరి, మాటూరి రాములమ్మ, నాయిని వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. రాళ్లజనగాం లో టి రవీందర్ రెడ్డి, జిల్లా యుగాలు, జిల్లా జగన్నాథం, తుమ్మల బిక్షపతి, తుమ్మల మల్లేశం, దూసరి గణేష్, వెంకటేష్, టి వెంకయ్య, తుమ్మల నర్సింహులు, దూసరి సత్తయ్య, రాములు, తుమ్మల సత్యనారాయణ, దూసరి పెద్ద వెంకటయ్య, పద్మారెడ్డి, చంద్రకళ, పుష్పమ్మ, బాలమని, స్వామి, భారతమ్మ, కన్నెబోయిన రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం..

**క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనం. ఎమ్మెల్యే రేవూరి.**



పరకాల మే14 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడి కూడ మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి , టీపీసీసీ అబ్జర్వర్ మక్బుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని,సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యమని అన్నారు.సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి అన్నారు.గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తాం అని,క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని తెలిపారు.క్యాడర్ కృషితోనే ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో మెజారిటీ పెరిగింది అని,కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సామాజిక న్యాయం,కులగనను చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో క్యాడర్కు గౌరవం ఉంది ,పార్టీ జెండా పార్టీ పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది అన్నారు.క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు.గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# వాహనదారుడు ధృవ పత్రాలు కలిగి ఉండాలి



నిజాంసాగర్, మే 14 (వుదయం ప్రతినిధి): ప్రతి వాహనదారుడు ధ్రువపత్రాలు కలిగి ఉండాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సూచించారు. ఆయన బుధవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో తన పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ మేరకు వాహనదారుల వద్ద ధ్రువపత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వాహనదారుడు ఇంటి నుండి బయటకు వచ్చినప్పుడు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు తప్పక ధరించాలన్నారు. మితిమీరిన వేగంతో ప్రయాణించకుండా సూచించిన వేగపరిమితితో వాహనాలు నడపాలని కోరారు. ఈ వాహన తనిఖీలలో ఎస్సై తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**-కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికే బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల పదవులు.**
**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



పరకాల మే 14 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అగ్రహంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దె వద్ద గల జి ఆర్ ఎస్ ఫంక్షన హాల్ లో ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి , టీపీసీసీ అబ్జర్వర్ మక్బుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు.సమర్థ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని,ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు

# వడదెబ్బతో మృతి చెందిన రైతు కుటుంబాలను ఆదుకోవాలి

**-25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి**



పెద్దవంగర, మే 14 (వుదయం ప్రతినిధి): కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో మృతి చెందిన రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఇటీవల మండలంలోని గంట్లకుంట పరిధి రామోజీ తండాకు చెందిన గుగులోతు కిషన్ నాయక్ ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే వడదెబ్బతో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం పరామర్శించి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంతో అన్నదాతలు కొనుగోలు కేంద్రాల వద్ద మృతి చెందుతున్నారన్నారు. రాష్ట్రంలో వడదెబ్బతో మృతి చెందిన రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వడదెబ్బతో మృతి చెందిన రైతుల విషయం కూడా ఎమ్మెల్యే వివక్ష చూపడం సరికాదన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి.. వడదెబ్బతో మృతి చెందిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలని, తక్షణమే వారి కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి.

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు .**
**-కలిసికట్టుగా పనిచేసి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం.**
**-మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**



భూపాలపల్లి మే 14 వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో జరిగిన స్థానిక ఎన్నికల సంస్థ గత నిర్మాణ సన్నాక సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం టేకుమట్ల మండలం కేంద్రంలో ఓ ప్రైవేటు స్థలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నేతలతో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది. పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈరోజు టేకుమట్లలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 20 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ. 11,50,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రామకృష్ణాపూర్(టీ) నుండి టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ వరకు జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర. టేకుమట్లలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం రామకృష్ణాపూర్(టీ) నుండి టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ వరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో అతిథులు పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఇటు అన్ని కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.




# బిజినెస్



# భారతీయుల దెబ్బకు టర్కీ

## అజర్‌బైజాన్ విలవిల!

“చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. “చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది.

అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ.. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో




ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు. టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. BoycattTurkey అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి.ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ ‘కాక్స్ అండ్ కింగ్స్’.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కీష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కీష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హోమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది. పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.





## కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఖజానాను ఖాళీ చేసే పనిలో మోడీ సర్కార్ పడినట్లు తెలుస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను కేంద్రానికి ఏకంగా రూ.2.25 లక్షల కోట్ల నుంచి రూ.2.75 లక్షల కోట్లు డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ సిద్ధం అవుతోందని టైమ్స్ ఓ కథనంలో వెల్లడించింది. ఈ భారీ డివిడెండ్‌ను ప్రస్తుత నెలలోనే ప్రకటించనుందని ఆర్థికవేత్తలు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతేడాది రూ.2.10 లక్షల కోట్ల డివిడెండ్ అందించింది. ఈసారి దానిని మరింత పెంచనుందనే అంచనాలు వెలుపడుతున్నాయి. ఈ మొత్తం చెల్లిస్తే ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోతుంది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డ్ స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలున్నాయి. కాగా.. 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య రికార్డ్ స్థాయిలో 371.6 బిలియన్ డాలర్లను విక్రయించిందని అంచనా. పెద్ద ఎత్తున నగదు లభ్యత కార్యకలాపాలు చేపట్టింది. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్థాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# స్వల్పంగా పెరిగిన పసిడి ధర,

## స్థిరంగా కొనసాగుతున్న వెండి..

గత కొన్ని రోజుల క్రితం ఆల్ టైం హైకి చేరుకున్న పసిడి ధర క్రమంగా దిగివస్తుంది. రెండు రోజులుగా తగ్గుదల చూసిన పసిడి ధరతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది అని భావిస్తున్న నేపథ్యంలో నేడు స్వల్పంగా పెరిగింది. అయితే బంగారంతో పాటు వెండి ధరల్లో కూడా హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. కానీ గత కొన్ని నెలలుగా కిలో వెండి లక్ష రూపాయలు మార్క్ ని దిగడం లేదు. బంగారం ధరలపై అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. గత రెండు రోజులుగా దిగి వచ్చిన పసిడి ధర ఈ రోజు కొంత మేర పెరిగింది. అయితే ఇప్పుడిప్పుడే యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర తగ్గుతుందని భావిస్తున్న పసిడి ప్రియులకు షాక్ ఇచ్చి స్వల్పంగా పెరుగుదలను నమోదు చేసింది. అయితే బంగారం బాటలో పయనిస్తున్న వెండి ధరలు ఈ రోజు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు అంటే మే 14 వ తేదీ బుధవారం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల గురించి తెలుసుకుందాం. హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 88,560 ఉంది. మంగళవారంతో పోల్చితే రూ.10 పెరిగింది. మరోవైపు ప్యూర్ గోల్డ్‌అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర కూడా పది రూపాయలు పెరిగి రూ.96,610 లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం, పొద్దుటూరు, వరంగల్ నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి. ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 88710 ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96760ఉంది. చెన్నై లో





ఈ రోజు 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ 88,560ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.96,610లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ముంబైలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 లు ఉండగా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96,610 లుగా కొనసాగుతోంది. కోల్‌కతాలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది.బెంగళూరులో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610గా కొనసాగుతోంది. కేరళలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది.బంగారం తర్వాత అత్యధికంగా కొనుగోలు చేసే లోహం వెండి. పండగలు, శుభకార్యాలు ఎ సందర్భంలోనైనా సరే వెండి వస్తువుల కొనుగోలుకు ఆసక్తిని ఎక్కువ చూపిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా వెండిపై పెట్టుబడులు పెట్టడం లాభసాటిగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వెండి ధరలు గత కొన్ని రోజులుగా కిలో లక్షకు పైగా ఉంటుంది. అయితే ఈ రోజు వెండి ధరలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోలేదు. స్థిరంగా కొనగాతోంది. దీంతో ఈ రోజు కిలోవెండి రూ. 1,08,900లుగా కొనసాగుతోంది.



## త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే..!

ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కియా క్లావిస్ ఈవీ: కియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎంజీ ఎం9: భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ : మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. టాటా హారియర్ ఈవీ: 2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ ఈవీను ప్రదర్శించింది. టాటా కంపెనీ ఈ కారుకు సంబంధించిన అన్ని పరీక్షలను దాదాపు పూర్తి చేసిందని, త్వరలోనే హారియర్ ఈవీ మార్కెట్‌ను పలుకరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 ముగిసేలోపు ఈ కారు మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.

# రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడుతున్నారా..?

భారతీయ సంప్రదాయంలో పండగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. దసరా, దీపావళి, హెూలీ.. ఇలా ఏ పండగ వచ్చినా అందరూ సొంత గ్రామానికి చేరుకుని సంబరాలు చేసుకుంటారు. అలాగే పండగల రోజు కొత్త పని చేయడం శుభప్రదంగా భావిస్తారు. ఆ రోజు బంగారు ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడానికి ప్రాధాన్యమిస్తారు. నేడు భూమి విలువ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ వాటిని కొనడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో రియల్ ఎస్టేట్ రంగం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. అయితే ఈ రంగంలో పెట్టుబడి పెట్టే ముందు కొన్ని అంశాలను గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు.



అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

రియల్ ఎస్టేట్ సంస్థలు తమ భూములను కొనుగోలు చేసేవారికి అనేక ఆకర్షణీయమైన డిస్కౌంట్లు ప్రకటిస్తాయి. వాటినే కాకుండా కొన్ని ప్రాథమిక అంశాలపై కొనుగోలుదారులు అవగాహన పెంచుకోవాలి. భూమి ఉన్న ప్రదేశం, డెవలపర్ ట్రాక్ రికార్డు, ఆమోదాలు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీ వంటి వాటిని చూసుకోవాలి. ప్రస్తుతం టైర్ 2 నగరాల్లో రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతోంది. తక్కువ ఈఎంఐలు, నో కాస్ట్ డౌన్ పేమెంట్, ప్రత్యేక పండగ పథకాలను అందజేస్తున్నారు. రియల్ ఎస్టేట్ లోని పెట్టుబడులకు ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కొన్ని మినహాయింపులు లభిస్తాయి. హౌసింగ్ రుణాలు, వాటి చెల్లింపులను కొనుగోలుదారులు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పెట్టుబడి పెడితే రాబోయే ఏడ్డాదిలో పన్ను ప్రయోజనం పొందవచ్చు. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో జీతాలు పెరుగుతాయి. ఆ పెరిగిన మొత్తాన్ని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడిగా పెడితే బాగుంటుంది. మీకు ఇష్టమైన పండగ రోజు ఈ నిర్ణయం తీసుకుంటే.. మీకు ధీర్ఘకాలంలో ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ ఆర్థిక క్రమశిక్షణతో మీరు కొంత కాలానికి సొంతింటి వారవుతారు. రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు, ఇళ్ల కొనుగోలు తదితర విషయాలపై వెంటనే నిర్ణయం తీసుకోకూడదు. ముందుగా మార్కెట్ పరిస్థితులు, భూమి విలువ తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలి. చాలా రియల్ ఎస్టేట్ కంపెనీలు తమ కస్టమర్లకు బంగారు నాణేలు తదితర వివిధ బహుమతులు అందిస్తాయి. అయితే భూమి విలువ, అనుకూలమైన ఫైనాన్సింగ్ నిబంధనలు, పారదర్శక లావాదేవీలు తదితర వాటిని కొనుగోలుదారులు ఆలోచించాలి. తాము పెట్టిన పెట్టుబడికి ధీర్ఘకాలంలో మంచి రాబడి వచ్చేలా ఉండాలి. కాబట్టి భూమి విలువ, మార్కెట్ పరిస్థితులపై అవగాహన పెంచుకుని రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి పెట్టాలి.

# జాతీయం – అంతర్జాతీయం

## నట్టింట్లోకి వెళ్లి నడ్డివిరిచాం



న్యూఢిల్లీ : టెర్రరిస్ట్‌లకు పాకిస్తాన్‌లో తలదాచుకునేందుకు ఇక చోటు లేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ముష్కరులు ఎక్కడ దాగున్నా, చివరికి ఇళ్లలో నక్కినా మన సాయు ధ బలగాలు వెతికి వేటాడి దాడి చేస్తాయని ఆయన హెచ్చరించారు. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని గుర్తు చేశారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బతో శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. 'ఘర్ మే ఘుస్‌కే మారేంగే' అని మోడీ పిలుపునిచ్చారు. ఉగ్రవాదులకే కాక, వారికి మద్దతు ఇచ్చే పాక్ సైన్యానికి కూడా గట్టి సమాధానం ఇవ్వడం ద్వారా భారతదేశం తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించిందని ప్రధాని అన్నారు. మంగళవారంనాడు పంజాబ్ లోని అదంపూర్ ఎయిర్ బేస్‌లో వైమానిక యోధులను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. ఏ పాకిస్తానీ సైన్యంపై భరోసాతో టెర్రరిస్ట్ లు రెచ్చిపోతున్నారో అలాంటి వారిని భారత సైనిక దళాలు తుడిచి పెట్టాయన్నారు. పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని ప్రధా ని వెల్లడించారు. సాయుధ దళాల సాహసాలను ప్రశంసిస్తూ ప్రధాని పాకిస్తాన్‌లో టెర్రరిస్ట్‌లు ప్రశాంతంగా కూర్చుని ఊపిరి పీల్చుకునే జాగా కూడా లేదని పాకిస్తాన్ సైన్యానికి స్పష్టం చేశారని అన్నారు. సీమాంతర ఉగ్రవాదంపై భారతదేశం దూకుడు విధానాన్ని పునరుద్ఘాటిస్తూ, మళ్లీ టెర్రరిస్ట్‌లు తల ఎత్తుకుంటే వారిని వారి ఇళ్లలోనే మట్టుపెడతాం, తప్పించుకునే ఛాన్స్ కూడా ఇవ్వం అని ప్రధాని అన్నారు. భారత ఆధునిక సైనిక సామర్థ్యాన్ని గుర్తు చేస్తూ, మన డ్రోన్లు, క్షిపణుల గురించి ఆలోచిసే పాకిస్తాన్ కు కంటిమీద కునుకు కరవవుతుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం గీసిన లక్ష్మణరేఖ ఏమిటో ఇప్పుడు స్పష్టమైందన్నారు. ఇప్పుడు మరో సారి టెర్రరిస్ట్ లు దాడి జరిపితే, చావు కొని తెచ్చుకున్నట్లేనన్నారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోడీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందన్నారు. భారత త్రివిధదళాల శక్తి సామర్థ్యాలను ప్రధాని ఎంతగానో ప్రశంసించారు.

## భారత్ దాడుల్లో 40 మంది పౌరులు మరణించారు

భారత్ ఈ నెల 7వ తేదీన ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టి పాకిస్థాన్, పిఒకెలో వైమానిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరిగింది. కానీ, పాక్ మాత్రం తమకు ఏ స్థాయిలో నష్టం జరిగిందో ఇప్పటివరకూ బయటపెట్టలేదు. తాజాగా పాకిస్థాన్ ఆపరేషన్ సింధూర్‌తో జరిగిన నష్టాన్ని బయటపెట్టింది. ఈ దాడుల్లో తమ సైనికులు 11 మంది ప్రాణాలు కోల్పోయారని 78 మంది తీవ్రంగా గాయపడ్డారని పేర్కొంది. పాకిస్థాన్ వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది కూడా మృతి చెందారని.. వీరిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ కూడా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇక ఈ దాడిలో పాక్‌లోని 40 మంది ప్రాణాలు కోల్పోయారని.. 121 మంది గాయపడ్డారని తెలిపింది. సోమవారం పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ షరీఫ్ చౌదరీ తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భారతతో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైంది" అని వెల్లడించారు.



## థాయిలాండ్‌కు పరారైన బంగ్లా మాజీ ప్రెసిడెంట్

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ గతవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కట్టుబట్టలతో థాయిలాండ్‌కు బయలుదేరి వెళ్లిపోయారు. షేక్ హసీనా సర్కార్ పతమనైన తర్వాత దేశం నుంచి అవామీలీగ్ కు చెందిన సీనియర్ నాయకుడు దేశం విడిచి పోవడం ఇదే ప్రథమం. ఒక హత్యకేసులో నిందితుడుగా ఉన్న హమీద్ దేశం విడిచి ఎలా వెళ్లారన్నది సంచలనంగా మారింది. అసలు ఆయన వెళ్లేందుకు ఎవరు అనుమతి ఇచ్చారన్న దానిపై ఉన్నతస్థాయి దర్యాప్తు మొదలైంది. మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంతో మాజీ ప్రెసిడెంట్ దేశం విడిచి వెళ్లిపోయినట్లు తెలిసింది. మొహమ్మద్ అబ్దుల్ హమీద్ ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ లాండ్ ఎయిర్ వేస్ విమానంలో కేవలం లుంగీ, కట్టుబట్టలతో దేశం విడిచి వెళ్లిపోయారు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం కళ్లుతెరిచి ఏం జరిగిందో గుర్తించిన వెంటనే పలువురు అధికారులను సస్పెండ్ చేసి ఉన్నతస్థాయి దర్యాప్తు కు ఆదేశించింది. అబ్దుల్ హమీద్ 2013 నుంచి 2023 వరకూ రెండు పర్యాయాలు బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ గా ఉన్నారు.

2024లో ఆందోళన సమయంలో షేక్ హసీనా, ఆమె సహాయకులపై నమోదైన ఓ హత్యకేసులో ఆయన సహనిందితుడు. నిరసనకారులపై హసీనా సర్కార్ కాల్పులు జరిపి ఒకరిని చంపిందనే ఆరోపణలు ఉన్నాయి. హమీద్ తన సోదరుడు, తన బావమరిదితో కలిసి, వైద్యం కోసం వెళ్లారని ఆయన కుటుంబ సభ్యులు అంటున్నారు. లుంగీ కట్టుకుని వీల్ చైర్ లో ఉన్న హమీద్ విమానాశ్రయంలో ఉన్న సిసిటివి కెమెరాల వీడియోలు వైరల్ అయ్యాయి.



## దేశం విడిచిన బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు హమీద్

బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్‌పై తాత్కాలిక ప్రభుత్వం కఠిన చర్యలు కొనసాగిస్తుండగా, మాజీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ దేశం విడిచి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున ఢాకా నుండి థాయిలాండ్‌కు విమానంలో లుంగీ ధరించి దేశం విడిచి వెళ్లారని బంగ్లాదేశ్ మీడియా పేర్కొంది. షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత మరో అవామీ లీగ్ నాయకుడి నిష్క్రమణపై తాత్కాలిక ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తు ప్రారంభించింది. ఆయన తప్పించుకోవడానికి సహాయం చేసినట్లు అనుమానిస్తున్న అధికారులను సస్పెండ్ చేశారు. అయితే ఆయన తన సోదరుడు, బంధువుతో కలిసి వైద్య చికిత్స కోసం విదేశాలకు వెళ్లారని హమీద్ కుటుంబం తెలుపుతుంది. 2013 నుండి 2023 వరకు హమీద్ రెండుసార్లు అధ్యక్షుడిగా ఉన్నారు. షేక్ హసీనాకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనలను అణిచివేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై హమీద్‌పై దర్యాప్తు జరుగుతోంది.

ఇంతలో ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాన్ని షాక్‌కు గురిచేస్తూ హమీద్ దేశం విడిచి వెళ్లారు.

## యుపిఎస్సీ చైర్మన్‌గా

### మాజీ రక్షణ కార్యదర్శి అజయ్ కుమార్



న్యూఢిల్లీ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సీ) ఛైర్మన్‌గా మాజీ రక్షణ కార్యదర్శి అజయ్ కుమార్‌ను నియమిస్తూ కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 29న ప్రీతి సుడాన్ పదవీకాలం ముగియడంతో యుపిఎస్సీ ఛైర్మన్ పదవి ఖాళీ కానుంది. ఈ పదవికి అజయ్ కుమార్ నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. కేరళ కేడర్‌కు చెందిన 1985 బ్యాచ్ రిటైర్డ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అధికారి అయిన అజయ్ కుమార్ 2019 ఆగస్టు 23 నుండి 2022 అక్టోబర్ 31 వరకు రక్షణ కార్యదర్శిగా పనిచేశారు. ఐఎఎస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్) వంటి వాటికి అధికారులను ఎంపిక చేయడానికి యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలను నిర్వహిస్తుంది. దీనికి ఒక ఛైర్మన్ నాయకత్వం వహిస్తారు. దీనిలో గరిష్టంగా 10 మంది సభ్యులు ఉండవచ్చు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. యుపిఎస్సీ ఛైర్మన్‌ను పదవీకాలం ఆరు సంవత్సరాలు.

## బాంబు వల్ల కాదు, ఆకలితో చనిపోతారు

గాజాకు మానవతా సహాయాన్ని కూడా ఇజ్రాయిల్ యుద్ధ ఆయుధంగా మారుస్తోందని ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ తెలిపింది. గాజా ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు, విషాదం మాటల్లో చెప్పలేనిది, రెండు నెలలకు పైగా ఎటువంటి సహాయం అందలేదని పాలస్తీనా శరణార్థుల సహాయ మరియు మానవాభివృద్ధికి మద్దతు ఇచ్చే ఐక్యరాజ్యసమితి సంస్థ కమిషనర్ జనరల్ ఫిలిప్ లాజారిని బిబిసికి చెప్పారు. "కరువు వ్యాపిస్తోంది, ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. రాబోయే రోజుల్లో బాంబు దాడి వల్ల కాదు, ఆహారం లేకపోవడం వల్ల ప్రజలు చనిపోతారు" అని ఆయన అన్నారు. పోషకాహార లోపం, ఆకలి గాజాలో మొత్తం తరానికి జీవితాంతం దుష్ప్రభావం కలిగిస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. డబ్ల్యూహెచ్ఓ పాలస్తీనా ప్రతినిధి రిక్ పెప్పర్‌కార్న్ మాట్లాడుతూ%ొ% క్లినిక్‌లలో చాలా మంది కుంగిపోయిన పిల్లలను తాను చూశానని అన్నారు. ఇజ్రాయి తన వినాశకరమైన దిగ్బంధనను కొనసాగిస్తున్నందున గాజాకు ఆహారం, నీరు, ఇతర ముఖ్యమైన సామాగ్రిని రెండు నెలలకు పైగా నిలిపివేశారు. మిగిలిన ఇజ్రాయిల్ బందీలను విడుదల చేయమని హమాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఈ క్రూరత్వం ఒక ఒత్తిడి వ్యూహమని ఇజ్రాయిగీకరించింది. గాజాపై తన వినాశకరమైన దిగ్బంధనను వెంటనే ఎత్తివేయాలని మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇజ్రాయిల్‌కు పిలుపునిచ్చింది. జాతి నిర్మూలనకు ప్రజలను ఆకలితో అలమటించడం యుద్ధ నేరమని పేర్కొంది. ఖాన్ యూనిస్‌లోని నాజర్ ఆసుపత్రిపై మంగళవారం ఇజ్రాయిల్ బాంబు దాడి చేసి, జర్నలిస్ట్ హసన్ ఎస్లాతో సహా ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్పందిస్తూ, రాబోయే రోజుల్లో సైన్యం పూర్తి శక్తితో దాడి చేస్తుందని అన్నారు.

## మరో 540 మిలియన్ డాలర్లను నిలిపివేసిన ట్రంప్



హార్వర్డ్ యూనివర్శిటీపై ట్రంప్ కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఆ యూనివర్శిటీకి మరో 540 మిలియన్ డాలర్ల గ్రాంట్లపై కోత విధించింది. ట్రంప్ యంత్రాంగం గతంలో నిలిపివేసిన 2.2 బిలియన్ డాలర్లకు అదనంగా ఎనిమిది ఫెడరల్ ఏజన్సీల నుండి 540 మిలియన్ డాలర్ల గ్రాంట్లను నిలిపివేస్తున్నట్లు మంగళవారం ఫెడరల్ యాంటి సెమినిజం టాస్క్‌ఫోర్స్ ( యూదు వ్యతిరేక బృందం) హార్వర్డ్‌కు రాసిన లేఖలో పేర్కొంది. హార్వర్డ్ దాతృత్వం మరియు వివక్షకు నిలయంగా మారిందని, అత్యుత్తమ విద్యాసంస్థగా దాని వారసత్వాన్ని తిరిగి పొందేందుకు సుదీర్ఘ పోరాటం చేయాల్సి వుందని లేఖలో పేర్కొంది. హార్వర్డ్ క్యాంపస్‌లో చీకటి సమస్య ఉందని, జవాబుదారీతనం, బుజ్జగింపులకు ప్రాధాన్యత ఇస్తూ యాజమాన్యం గ్రాంట్లను వదులుకుందని తెలిపింది. ఈ లేఖపై విద్యాశాఖ, ఆరోగ్యం మరియు మానవ సేవలు మరియు సాధారణ సేవలు యంత్రాంగం అధికారులు సంతకం చేశారు. హార్వర్డ్ ఉదారవాదం, యూదు వ్యతిరేకతకు నిలయంగా ఉందనే ఆరోపణలను ఐవి లీగ్ పాఠశాల తిప్పికొట్టిన మరుసటి రోజు ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ కోతలతో పాటు ఇటీవల ట్రంప్ యంత్రాంగం విధించిన అనేక ఆంక్షలపై హార్వర్డ్ చట్టపరంగా సవాలు చేసింది. పాలస్తీనా అనుకూల కార్యకలాపాలను పరిమితం చేయాలని, వైవిధ్యం మరియు సమానత్వం, సమగ్ర అభ్యాసాలను అంతం చేయాలనే ట్రంప్ ప్రభుత్వం డిమాండ్లను బహిరంగంగా ధిక్కరించిన, పెరుగుతున్న ఆంక్షలను ఎదుర్కొన్న మొదటి అమెరికా యూనివర్శిటీగా హార్వర్డ్ నిలిచింది. ప్రభుత్వ డిమాండ్లకు తలగ్గకపోతే హార్వర్డ్‌కు కొత్త ఫెడరల్ గ్రాంట్లను నిలిపివేస్తామని గతవారం విద్యాశాఖ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. ట్రంప్ ప్రభుత్వ ఆరోపణలను తోసిపుచ్చుతూ హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ గార్బర్ సోమవారం ఒక లేఖను రాశారు. హార్వర్డ్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని, చట్టానికి లోబడి ఉందని పేర్కొన్నారు. సమాఖ్య ఆంక్షలు మా యూనివర్శిటీ కార్యకలాపాల ప్రాథమిక అంశాలను నియంత్రించడానికి చట్టవిరుద్ధమైన ప్రయత్నమని ఆయన లేఖలో తెలిపారు.

## ఉరుగ్వే మాజీ గెరిల్లా పోరాట యోధుడు జోస్ ముజికా కన్నుమూత



ఉరుగ్వే మాజీ గెరిల్లా పోరాట యోధుడు, అధ్యక్షుడిగా పనిచేసిన జోస్ ముజికా(89) కన్నుమూశారు. అధ్యక్షుడిగా ఉంటూ ఆయన గడిపిన సాధారణ జీవనంతో ఆయనకు "ప్రపంచంలోని అత్యంత పేద అధ్యక్షుడు" అని పిలుస్తారు. 2024నుండి గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతిని ఉరుగ్వే అధ్యక్షుడు యమండు ఓర్సి మంగళవారం ప్రకటించారు. "మా స్నేహితుడు పెపే ముజికా మరణాన్ని తీవ్ర విచారంతో ప్రకటిస్తున్నాము. అధ్యక్షుడు, కార్యకర్త, నాయకుడు మరియు మార్గదర్శి అయిన మిమ్మల్ని మేము చాలా మిస్ అవుతాము. మీరు మాకు ఇచ్చిన ప్రతిదానికీ, ప్రజల పట్ల మీకున్న లోతైన ప్రేమకు ధన్యవాదాలు" అని ఓర్సి సోషల్ మీడియాలో రాశారు. 2010 నుండి 2015 వరకు ఉరుగ్వే అధ్యక్షుడిగా ఉన్న ముజికా అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ మరియు లాటిన్ అమెరికాలోని ఇతర ప్రాంతాలలో అధికారంలోకి వచ్చిన వామపక్ష రాజకీయ నాయకులలో ఒకరు. "పెపే" అనే ముద్దుపేరుతో పిలువబడే ముజికా 8 సంవత్సరాల వయసులో తన తండ్రిని కోల్పోయారు. ఆయన తల్లి పువ్వులు అమ్ముతూ ముజికాను పోషించింది. ఉరుగ్వేలో ధనిక, పేదల మధ్య అంతరాలను చూసి ఆగ్రహించి, 1959 క్యూబన్ విప్లవం పట్ల ఆకర్షితుడై, గెరిల్లా యుద్ధం ద్వారా రాజకీయ మార్పును కోరారు.

## మా సైనికులు 11మంది మృతి చెందారు



పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ జరిపిన దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. వీరిలో సైనికులతో పాటు ఐదుగురు ఎయిర్ ఫోర్స్ సిబ్బంది ఉన్నట్లు పాకిస్థాన్ ఆర్మీ వివరించింది. గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్మీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 40 మంది పౌరులు కూడా పలు చోట్ల జరిగిన దాడుల్లో మృతి చెందినట్లు పాక్ ప్రకటించింది. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనిక దాడులు నిర్వహించింది.

ఈ దాడుల్లో దాదపు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అలాగే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థాన్ సరిహద్దునున్న రాష్ట్రాలకు చెందిన జిల్లాలపై పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది. దాదాపు నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తల నడుమ శనివారం సాయంత్రం మే 10వ తేదీ ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించిన సంగతి తెలిసిందే.

## రుతుపవనాలు వచ్చేశాయ్!

న్యూఢిల్లీ : ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నైరుతి రుతు పవనాలు మంగళవారం దేశంలో ప్రవేశించాయి. దక్షిణ బంగాళాఖాతం, దక్షిణ, ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతాలు, నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాలను నైరుతి రుతుపవనాలు తాకాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ప్రకటించింది. రాబోయే మూడు నాలుగు రోజులలో రుతుపవనాలు మరింతగా విస్తరిస్తాయని పేర్కొంది. దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు – కొమోరిన్ ప్రాంతాలు, దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, అండమాన్ నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే 3,4 రోజులలో రుతుపవనాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వివరించింది. రుతుపవనాల రాకతో ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదవు తుందని అంచనా వేసింది. దిగువ వాతావరణ స్థాయిలలో పశ్చిమ గాలులు బలంగా ఉండడం, ఎగువ వాతావరణ స్థాయిలలో తూర్పు గాలులు బలంగా ఉండడం, దక్షిణ ద్వీపకల్పంలో 40 రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షపాతం నమోదు కావడం, వాయవ్య పసిఫిక్ మహా సముద్రంలో సాధారణం కంటే ఎక్కువ పీడనం వుండడం.. కేరళను రుతుపవనాలు ముందుగానే తాకబోతున్నట్లు సంకేతాలు ఇస్తున్నాయని ఐఎండి తెలిపింది.

## సాధారణ స్థితికి సరిహద్దు ప్రాంతాలు

న్యూఢిల్లీ : సరిహద్దులో స్తంభించిన జనజీవనం ప్రశాంతతతో, సాధారణ స్థాయికి తిరిగి వచ్చింది. గత రెండు రోజులుగా జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్ మరియు గుజరాత్ సరిహద్దు ప్రాంతాలలో వైమానిక దాడులు, షెల్లింగ్ లేదా కాల్పులు జరగలేదు. పూంచ్, రియాసి, శ్రీనగర్, రాజౌరి, జైసల్మేర్ మరియు బార్మెర్ వంటి ప్రాంతాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. శ్రీనగర్‌లో పాఠశాలలు, విద్యాసంస్థలు తిరిగి తెరవబడ్డాయి. మంగళవారం రాత్రి సాంబా సెక్టార్‌లో డ్రోన్ కనిపించినట్లు వచ్చిన నివేదికలు భయాందోళనలను రేకెత్తించాయి. చిన్న పేలుడు వినిపించిందని, ఒక ఇంటికి స్వల్ప నష్టం జరిగినట్లు సమాచారం. రాజౌరిలోని నియంత్రణ రేఖ వెంబడి ఉన్న ఒక గ్రామంలో లభించిన పేలని పేలుడు పదార్థాలను సైన్యం నిర్వీర్యం చేసింది. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో విద్యాసంస్థలు తెరవలేదు. ముందు జాగ్రత్త చర్యగా సోమవారం కూడా బ్లాక్‌అవుట్ విధించారు. పఠాన్‌కోట్ మరియు ఫాజిల్కాలో విద్యాసంస్థలు తెరవలేదు. జలంధర్‌లో సైన్యం కఠినమైన నిఘా కొనసాగిస్తోంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో పాఠశాలలు, దుకాణాలు తిరిగి తెరవబడ్డాయి.

## 52వ సిజెఐగా జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రమాణం

న్యూఢిల్లీ: జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా స్థానంలో నియమితులైన జస్టిస్ గవాయ్ తో బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. బీహార్, కేరళ గవర్నర్ గా పనిచేసిన ప్రముఖ రాజకీయ నాయకుడు ఆర్ఎస్ గవాయ్ కుమారుడు జస్టిస్ గవాయ్. మహారాష్ట్రలోని అమరావతిలో నవంబర్ 24, 1960న జన్మించిన జస్టిస్ గవాయ్.. మార్చి 16, 1985న బార్‌లో చేరారు. జనవరి 17, 2000న నాగ్‌పూర్ బెంచ్‌కు ప్రభుత్వ ప్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. నవంబర్ 14, 2003న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. నవంబర్ 2005లో బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. మే 24, 2019న భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఈ ఏడాది నవంబర్ 23 వరకు సిజెఐగా జస్టిస్ గవాయ్ కొనసాగనున్నారు.

## సోఫియా ఖురేషిపై వివాదాస్పద వ్యాఖ్యలు..



ఇండోర్: పాక్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి కర్నల్ సోఫియా ఖురేషి వివరించిన విషయం తెలిసిందే. అయితే మధ్యప్రదేశ్ బిజెపి చెందిన మంత్రి సోఫియా గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లు (ఉగ్రవాదులు) మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచివేస్తే.. వాళ్ల(ఉగ్రవాదుల) మతానికి చెందిన సోదరిని సైనిక విమానంలో పంపి మోదీజీ పాక్‌కి గుణపాఠం నేర్పించారు' అంటూ మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా వ్యాఖ్యానించారు. దీంతో దీనిపై సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మంత్రిని వెంటనే సస్పెండ్ చేయాలి అంటూ.. కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. విజయ్ షా వ్యాఖ్యలు సిగ్గు చేటు అని ఆయన అన్నారు. దీంతో మధ్యప్రదేశ్ బిజెపి మంత్రిని పిలిచి చీవాట్లు పెట్టింది. అయితే దీనికి విజయ్ షా వివరణ ఇచ్చారు. ఉగ్రవాదుల చర్యలకు మనసు వికలమై.. అలా మాట్లాడానని అన్నారు. కులమతాలకు అతీతంగా సోఫియా చేసిన సేవలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకానీ.. ఆమెను కించపరచాలనే ఆలోచన కలలో కూడా రాదని, తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే.. పదిసార్లు క్షమాపణ చెప్తానని అన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఈ పండు ఒక్కటి తింటే చాలు

### జబ్బులన్నీ దూరం..!

సపోటా పండు ఆరోగ్యానికి అనేక లాభాలను ఇస్తుంది. ప్రతిరోజూ ఈ పండును ఆహారంలో చేర్చితే శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందుతాయి. జీర్ణక్రియ బాగా జరుగుతుంది. చర్మం, కళ్ళు, ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది. అన్ని వయసులవారు ఈ పండును నిత్యం తీసుకోవచ్చు.సపోటా తీయగా రుచిగా ఉండే పండు. ఇది ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది. రోజు సపోటా తింటే రోగాలు దరిచేరవు. శరీరానికి కావలసిన శక్తిని కూడా ఇస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ పండు తినవచ్చు. సపోటాలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి రక్షణగా పని చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి. సపోటా లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం బాగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకం ఉండే వారికి ఇది చాలా మంచిది. అజీర్ణం సమస్యలు తగ్గుతాయి. ఆహారం సరిగ్గా అరిగేలా సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో అవసరం. ఇవి సపోటాలో పుష్కలంగా ఉంటాయి. చర్మం తేలికగా కళ తప్పకుండా ఉండటానికి ఇవి ఉపయోగపడతాయి. చర్మం కాంతివంతంగా కనిపించేందుకు సహాయపడతాయి. సపోటాలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. బీపీ ఎక్కువగా ఉండే వారు తినడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. గుండె ఆరోగ్యం బాగుండటానికి కూడా ఇది సహాయపడుతుంది. ఉదయాన్నే సపోటా తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. అలసట అనిపించకుండా ఉంటుంది. సపోటాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. అధిక బరువు ఉన్నవారికి ఇది అనుకూలంగా పనిచేస్తుంది. తక్కువగా తిన్నా తృప్తిగా అనిపిస్తుంది. ఈ పండులో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు బలం వస్తుంది. దంతాలు గట్టిగా మారతాయి. శరీర నిర్మాణం బలంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. వయస్సు పెరిగిన వారికీ ఇది మంచిది. సపోటాలో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ బాగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. చూపు బలంగా ఉండేందుకు ఇవి సహాయపడతాయి. కంటి పొడి సమస్యలు తగ్గుతాయి. ఎక్కువగా స్క్రీన్ చూస్తున్న వారికి ఈ పండు మేలు చేస్తుంది.



## అరికాళ్లు మండుతున్నాయా..

### ఈ విటమిన్ లోపం ఉన్నట్టే!



విటమిన్ బి12, శరీరంలో రక్త కణాల ఉత్పత్తి, నాడీ వ్యవస్థ ఆరోగ్యం శక్తి స్థాయిల నిర్వహణకు అత్యంత ముఖ్యమైన పోషకం. ఈ విటమిన్ లోపం తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అందులో అరికాళ్ల మంటలు, అలసట, నాడీ సమస్యలు, మానసిక అస్థిరత రక్తహీనత వంటి లక్షణాలు ఈ లోపం హెచ్చరిక సంకేతాలుగా ఉంటాయి. సకాలంలో ఈ లోపాన్ని గుర్తించడం సరైన చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. విటమిన్ బి12 లోపం ప్రారంభ లక్షణాలలో ఒకటి నిరంతర అలసట శరీరంలో శక్తి లేకపోవడం. ఈ విటమిన్ ఎర్ర రక్త కణాల తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది, ఇవి శరీర కణాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తాయి. బి12 లోపం వల్ల రక్త కణాల ఉత్పత్తి తగ్గుతుంది, దీనివల్ల శరీరం అలసిపోయినట్లు అనిపిస్తుంది. సాధారణ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ అలసట తరచూ శ్వాస ఆడకపోవడం లేదా తలతిరగడంతో కూడి ఉండవచ్చు, ఇది లోపం తీవ్రతను సూచిస్తుంది. ఈ లక్షణాలు కొనసాగితే, ఇది రక్తహీనతకు దారితీయవచ్చు, దీనిని సకాలంలో పరిష్కరించడం అవసరం.

విటమిన్ బి12 నరాలను రక్షించే మైలిన్ షీత్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది, ఇది నాడీ సంకేతాల సమర్థవంతమైన రవాణాకు అవసరం. ఈ విటమిన్ లోపం వల్ల నరాలు దెబ్బతినే అవకాశం ఉంది, దీనివల్ల చేతులు, కాళ్లలో జలదరింపు, తిమ్మిరి లేదా మంటలాంటి సంచలనం కనిపిస్తుంది. కొందరిలో, ఈ సమస్యలు సమతుల్యత కోల్పోవడం, నడవడంలో ఇబ్బంది లేదా చేతుల్లో నీరసం వంటి రూపాల్లో వ్యక్తమవుతాయి. ఈ నాడీ సమస్యలు చికిత్స చేయకపోతే శాశ్వత నష్టానికి దారితీయవచ్చు, కాబట్టి ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం మంచిది.విటమిన్ బి12 లోపం మానసిక ఆరోగ్యంపై కూడా గణనీయమైన ప్రభావం చూపుతుంది. ఈ లోపం వల్ల గందరగోళం, జ్ఞాపకశక్తి లోపం, ఏకాగ్రత సమస్యలు, నిరాశ లేదా ఆందోళన వంటి లక్షణాలు తలెత్తవచ్చు. వృద్ధులలో, ఈ లక్షణాలు డిమెన్షియా లేదా ఇతర మానసిక రుగ్మతలను పోలి ఉండవచ్చు, ఇది రోగ నిర్ధారణను కష్టతరం చేస్తుంది. ఈ మానసిక సమస్యలు బి12 లోపం యొక్క తీవ్ర స్థాయిని సూచిస్తాయి మరియు త్వరగా చికిత్స చేయడం వల్ల ఈ లక్షణాలు తగ్గుతాయి. విటమిన్ బి12 లోపం వల్ల మెగాలోబ్లాస్టిక్ అనీమియా అనే రకం రక్తహీనత ఏర్పడుతుంది, ఇది అసాధారణంగా పెద్ద ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి దారితీస్తుంది. ఈ స్థితిలో చర్మం పాలిపోవడం, గుండె చప్పుడు, తలతిరగడం,

నోటిలో పుండ్లు, నాలుక మంట లేదా రుచి సామర్థ్యం కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు శరీరంలో బి12 స్థాయిలు గణనీయంగా తగ్గినప్పుడు మరింత స్పష్టంగా ఉంటాయి. ఈ రక్తహీనత శరీర శక్తిని హరిస్తూ రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తుంది, కాబట్టి త్వరిత చర్య తీసుకోవడం అవసరం. విటమిన్ బి12 లోపాన్ని గుర్తించడానికి రక్త పరీక్షలు అత్యంత ఖచ్చితమైన మార్గం. సీరం బి12 పరీక్ష శరీరంలో ఈ విటమిన్ స్థాయిలను కొలుస్తుంది, సాధారణంగా 200-900 జూస్ర్/మీ మధ్య ఉండాలి. అదనంగా, హోమోసిస్టీన్ మరియు మిథైల్‌మలోనిక్ ఆమ్లం (స్థాయిలను కొలిచే పరీక్షలు లోపం యొక్క తీవ్రతను నిర్ధారిస్తాయి. పూర్తి రక్త గణన పరీక్ష రక్తహీనతను గుర్తించడంలో సహాయపడుతుంది, ఇది ఎర్ర రక్త కణాల పరిమాణం మరియు సంఖ్యను విశ్లేషిస్తుంది. ఈ పరీక్షలు లోపాన్ని త్వరగా గుర్తించడంలో సహాయపడతాయి, తద్వారా సరైన చికిత్స ప్రారంభించవచ్చు.

విటమిన్ బి12 లోపాన్ని నివారించడానికి ఆహారంలో ఈ విటమిన్ అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. గుడ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, చేపలు మరియు కోడి బి12 యొక్క సహజ వనరులు. శాకాహారులకు బి12 ఫోర్టిఫైడ్ ఆహారాలు లేదా సప్లిమెంట్లు అవసరం కావచ్చు, ఎందుకంటే మొక్కల ఆధారిత ఆహారాలలో ఈ విటమిన్ సహజంగా లభించదు. లోపం గుర్తించినప్పుడు, వైద్యులు బి12 ఇంజెక్షన్లు లేదా నోటి ద్వారా తీసుకునే టాబ్లెట్‌లను సూచిస్తారు. ఈ చికిత్స లక్షణాలను తగ్గించడమే కాకుండా, శరీరంలో బి12 స్థాయిలను సాధారణ స్థితికి తీసుకువస్తుంది. శాకాహార ఆహారం తీసుకునేవారు మరియు వృద్ధులు ఈ లోపం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

## అరటిపండ్లు అతిగా తింటున్నారా..!



అరటి పండులో విటమిన్ బి6 ఉంటుంది. దీంతో.. అరటి పండును ఎక్కువగా తినడం వల్ల శరీరానికి విటమిన్ బి6 అందుతుంది. అయితే, విటమిన్ బి6 ఎక్కువైతే.. నరాలకు ముప్పు కలిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.. నరాల బలహీనత, తిమ్మిరి వంటి సమస్యలు వచ్చే ఛాన్స్ ఉందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. అరటి పండు.. దాదాపు ప్రతి ఒక్కరూ ఇష్టంగా తింటారు. అరటి పండు రుచి తియ్యగా ఉంటుంది. సీజన్‌తో పనిలేదు.. అన్ని కాలల్లో అరటి పండు అందుబాటులో ఉంటుంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అరటి పండును ఆస్వాదిస్తారు. రుచిలో మాత్రమే కాదు..అరటి పండులో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే అరటి పండును పేదవాడి యాపిల్ అని, పోషకాల పవర్ హౌస్ అంటారు. ఈ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. అయితే, పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ అరటి పండ్లు ఎక్కువగా తింటే ఆరోగ్యానికి ముప్పు తప్పదని నిపుణులు సూచిస్తున్నారు. అరటిపండ్లలో కేలరీలు ఎక్కువగా ఉండటం వల్ల అతిగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. అరటిపండ్లలో సహజంగానే ఫ్రక్టోజ్ ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే గ్యాస్, జీర్ణ సమస్యలు వస్తాయి. అరటి పండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అరటి పండ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయిలు ఎక్కువ అవుతాయి. దీంతో.. గుండె, మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో.. గుండె, కిడ్నీల సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అంతేకాదు.. అరటిపండ్లలో చక్కెర ఎక్కువ. అతిగా తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అరటిపండ్లు ఎక్కువగా తింటే సైనస్ సమస్య పెరుగుతుంది. జలుబు, దగ్గు వచ్చే ప్రమాదం ఉంది. అరటిపండ్లు ఎక్కువగా తింటే తలనొప్పి వస్తుంది. ఇప్పటికే తలనొప్పి ఉంటే అరటిపండ్లు తినకండి. అరటిపండ్లలో ప్రోటీన్ ఉండదు. అతిగా తింటే కండరాలు బలహీనపడతాయి. అరటి పండులో విటమిన్ బి6 ఉంటుంది. దీంతో.. అరటి పండును ఎక్కువగా తినడం వల్ల శరీరానికి విటమిన్ బి6 అందుతుంది. అయితే, విటమిన్ బి6 ఎక్కువైతే.. నరాలకు ముప్పు కలిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.. నరాల బలహీనత, తిమ్మిరి వంటి సమస్యలు వచ్చే ఛాన్స్ ఉందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.



## ఈ పండు చిన్నగా ఉన్నా..

### చేసే మేలు మాత్రం చాలా పెద్దది..!

లీచీ పండ్లు తినడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఇవి రుచికరంగా ఉండడమే కాదు.. ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోజూ కొద్ది పరిమాణంలో అయినా లీచీ తినడం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. లీచీ పండ్లలో శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి శక్తిని ఇస్తాయి. ఆరోగ్యాన్ని రక్షించడంలో సహాయపడతాయి. లీచీ తింటే నిత్యజీవితంలో వచ్చే చిన్న చిన్న సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. ఓవరాల్ హెల్త్ మెరుగవుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి స్థాయి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ వల్ల తెల్లరక్త కణాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి బాగా పని చేస్తుంది. దీని వల్ల వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండవచ్చు. లీచీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కణాలను రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ దాడికి గురైన కణాలు బలహీనపడకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుంది. లీచీ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు హాయిగా ఉంటుంది. కడుపు నుంచి వెలువడే జ్యూసులు సమతుల్యంగా పని చేస్తాయి. ఫలితంగా జీవక్రియ సరిగా సాగుతుంది. లీచీ పండ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. బీపీ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు మాత్రం ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గే వారు తినేందుకు మంచి ఆప్షన్. ఆకలి అదుపులో ఉంటుంది. శక్తి తగ్గకుండా ఉండేలా చేస్తుంది. లీచీ తినడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇందులో కాపర్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఖనిజాలు రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా చక్కగా జరిగేలా చేస్తాయి. శరీర భాగాలన్నిటికీ రక్తం సరిగ్గా చేరుతుంది. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యకు లీచీ మంచి పరిష్కారం. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరం తేమగా ఉంటుంది. అలసట అనిపించదు. శరీరం ఫ్రెష్‌గా ఉంటుంది. లీచీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది చర్మంపై పేరుకున్న మురికిని తొలగిస్తుంది, కాంతిని పెంచుతుంది. అంతేకాకుండా మొటిమలు, ఇతర చర్మ సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. లీచీ పండ్లు తినడం వల్ల మన శరీరానికి చాలా మంచి జరుగుతుంది. ఇందులో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు సరైన మోతాదులో ఉంటాయి కాబట్టి వీటిని రోజూ తినడం చాలా మంచిది. తక్కువ క్యాలరీలు ఉండి ఎక్కువ ఆరోగ్యాన్నిచ్చే లీచీ పండ్లను అందరూ తరచుగా తినడానికి ప్రయత్నించాలి.

## అవిసె గింజలు రోజూ తింటే

### ఆ వ్యాధి నయమవుతుందా..?



అవిసె గింజలు, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు. ఇవి మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలతో నిండిన ఈ గింజలు గుండె ఆరోగ్యం నుండి మధుమేహ నియంత్రణ వరకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవిసె గింజలు మధుమేహం ఉన్నవారికి గొప్ప ఆహార ఎంపికగా పనిచేస్తాయి. ఈ గింజల్లోని అధిక ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారంలోని చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, దీనివల్ల రక్త గ్లూకోస్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కొన్ని పరిశోధనల ప్రకారం, రోజూ 10 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఈ గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి, ఇది మధుమేహ నిర్వహణలో కీలకం. అవిసె గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లం రూపంలో పుష్కలంగా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా ప్రీ-డయాబెటిక్ రోగులలో సిస్టాలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. ఈ గింజల్లోని లిగ్నాన్స్ మరియు ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి గుండె సంబంధిత సమస్యల నివారణకు సహజమైన మార్గంగా పనిచేస్తాయి.అవిసె గింజల్లో ద్రావణీయ మరియు ద్రావణీయం కాని ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫైబర్ ఆకలిని నియంత్రిస్తూ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారికి అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు మరియు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలు జీవక్రియను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి. అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ గింజలు సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. లిగ్నాన్స్ కణాల మరణాన్ని ప్రేరేపిస్తాయి మరియు గడ్డలకు రక్త సరఫరాను తగ్గిస్తాయి, ఇది క్యాన్సర్ వ్యాప్తిని నిరోధిస్తుంది. అవిసె గింజలను రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీమోథెరపీ మందుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ గింజలు చర్మంలో తేమను నిలుపుకోవడం, చర్మం యొక్క ఒరిగిపోవడం మరియు సున్నితత్వాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అవిసె గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గాయాలు త్వరగా నయం అవుతాయి మరియు చర్మం సహజమైన గ్లోను పొందుతుంది. అదే విధంగా, ఈ గింజల్లోని పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టును బలంగా మారుస్తాయి. అవిసె గింజల పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని సరైన రూపంలో తీసుకోవడం ముఖ్యం. మొత్తం గింజలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, వాటిని పొడి చేసి తీసుకోవడం ఉత్తమం. ఈ పొడిని స్మూతీలు, పెరుగు, సలాడ్‌లు లేదా చపాతీ పిండిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-2 టీస్పూన్ల అవిసె గింజల పొడి తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం. అయితే, మధుమేహ మందులు తీసుకునే వారు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ గింజలను ఆహారంలో చేర్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది, ఎందుకంటే అవిసె గింజలు కొన్ని మందులతో సంకర్షణ చెందవచ్చు



# సినిమా





## లముంబైలో సెకండ్ లుక్ టెస్ట్..


# హెవీ మేకప్‌తో అల్లు అర్జున్ మల్టీపుల్ గెటప్స్

పుష్ప2 చిత్రంతో తన ఇమేజ్‌ని అమాంతం పెంచుకున్న అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీతో ఓ చిత్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అర్జున్ బర్త్ డే రోజు ఈ చిత్రాన్ని అధికారకంగా ప్రకటిస్తూ..చిత్ర బృందం ఒక వీడియో రిలీజ్ చేసింది. ఆ వీడియోతో ఈ చిత్రం ఏ స్థాయిలో నిర్మాణం జరుపుకుంటుందో మనకి అర్థమవుతుంది. సమాంతర ప్రపంచం, పునర్జన్మ అనే కాన్సెప్ట్ తో ఈ చిత్ర కథ ఉండబోతోందనే టాక్ నడుస్తుంది. అల్లు అర్జున్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ పై అగ్ర నిర్మాత కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.జులై చివరి వారం లేదా ఆగస్టు ఫస్ట్ వీక్ లో షూట్ కి వెళ్లే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తుంది. పుష్ప సిరీస్ విజయం తరవాత ఆయనకు దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్‌ను తెచ్చిపెట్టగా, తాజా చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే అల్లు అర్జున్ ముంబయిలోని మెహబూబ్ స్టూడియోలో లుక్ టెస్ట్ నిర్వహించారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రెండో లుక్ టెస్ట్ కూడా జరగనుంది. ఈ పరీక్ష కూడా ముంబయిలోనే నిర్వహించనున్నారు. ఈ టెస్ట్‌లో అల్లు అర్జున్ లుక్స్‌ని ప్రయోగాత్మకంగా పరిశీలించబోతున్నట్టు తెలుస్తుంది. ఒక లుక్‌లో హెవీ ప్రోస్తెటిక్స్ మేకప్ ఉపయోగించనున్నట్లు సమాచారం. పాత్రకు తగ్గట్టు భిన్నమైన మేకోవర్‌లను ప్రయత్నిస్తూ నటనకు కొత్త ఒరవడి ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ లుక్ టెస్ట్‌లు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అట్లీ చిత్రం కోసం అల్లు అర్జున్ మల్టిపుల్ గెటప్పులలో కనిపించబోతున్నట్లు జోరుగా ప్రచారం నడుస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రావల్సి ఉంది. అట్లీతో అల్లు అర్జున్ మొదటిసారి పనిచేయనుండటంతో ఇది అభిమానుల్లో పెద్ద అంచనాలు పెంచుతోంది. పార్లల్ యూనివర్స్ కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ చిత్రం హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని టాక్.

# సముద్ర అంచుల్లో అందాలతో సెగలు పుట్టిస్తున్న సాక్షి మాలిక్








# ప్రభాస్ స్పిరిట్.. కల్కి బ్యూటీకి భారీ రెమ్యునరేషన్..!

రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం స్పిరిట్. యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో వస్తోన్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్రంలో ప్రభాస్ తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించనున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్, ఆలియా భట్, రష్మికా మందన్నా సహా పలువురు తారల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఇంకా ఎవరూ ఫైనలేజ్ కాలేదు. అయితే తాజాగా వీరు కాకుండా మరో హీరోయిన్ పేరు నెట్టింట వైరలవుతోంది. బాలీవుడ్ భామ దీపికా పదుకొణెను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అయితే స్పిరిట్ కోసం భారీగా రెమ్యునరేషన్ తీసుకోనుందని టాక్ వినిపిస్తోంది. అధికారికంగా ధృవీకరించనప్పటికీ ఈ మూవీకి దాదాపు రూ.20 కోట్ల పారితోషికం తీసుకునే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇదే నిజమైతే దేశంలోనే అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న హీరోయిన్‌గా దీపికా రికార్డ్ క్రియేట్ చేయనుంది. కాగా..ఇప్పటికే దీపికా కల్కి 2898 ఏడీ మూవీలో కనిపించారు. గతంలో ప్రియాంక చోప్రా, అలియా భట్ కూడా భారీ పారితోషికం తీసుకోబోతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మూవీ ఫుల్ యాక్షన్-ప్యాక్డ్ కథగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ ఏడాదిలోనే 'స్పిరిట్' షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను టీ సిరీస్ భూషణ్ కుమార్, ప్రణయ్‌రెడ్డి వంగా (సందీప్‌రెడ్డి వంగా సోదరుడు) భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై నిర్మించనున్నారు . వచ్చే ఏడాది చివర్లో స్పిరిట్లో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# సమంత కొత్త జర్నీ.. సక్సెస్ అయినట్లేనా?

స్టార్ హీరోయిన్ సమంత కొత్త జర్నీ ప్రారంభించింది. ఇన్నాళు తన నటనతో ఆకట్టుకున్న ఈ బ్యూటీ..ఇప్పుడు నిర్మాతగా మారి మంచి సినిమాలను ప్రేక్షకులను అందించేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ స్థాపించి, 'శుభం' అనే సినిమాను నిర్మించింది. ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలి రోజు మంచి టాక్ సంపాదించుకొని బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మూడు రోజుల్లో 5.25 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాకు పెట్టిన బడ్జెట్‌తో పోలిస్తే..ఇది మంచి నెంబరనే చెప్పాలి. ఓవరాల్‌గా ఈ చిత్రానికి రూ. 3.5 కోట్ల బడ్జెట్ అయినట్లు సమాచారం. రిలీజ్‌కి ముందే సమంత తనకున్న పలుబడితో టేబుల్ ప్రాఫిట్‌ని పొందినట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్, శాటిలైట్ హక్కులను మంచి రేటుకే అమ్మేసిందట. షూటింగ్‌కి ముందే 'జీ' సంస్థతో డీల్ కుదుర్చుకుందట సమంత. సినిమా మొత్తం ఓ సీరియల్ చుట్టు తిరుగుతుంది.. అది జీ టీవీలో ప్రసారం అయ్యే సీరియల్‌గా చూపిస్తామని 'బ్రాండింగ్'మాట్లాడుకున్నారట. ఆ తర్వాత అదే సంస్థ ఓటీటీ, శాటిలైట్ హక్కులను దక్కించుకుంది. నిజానికి ఇలాంటి చిన్న సినిమాకి రిలీజ్ ముందే బిజినెస్ జరగడం చాలా అరుదు. పెద్ద పెద్ద సినిమాలకే ఓటీటీ బిజినెస్ కావడం లేదు. సమంత ఉంది కాబట్టే.. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రిలీజ్‌కి ముందే సేల్ అయ్యాయి. ఇక రిలీజ్ తర్వాత మంచి టాక్ రావడం.. వసూళ్లు రోజు రోజుకి పెరగడంతో 'శుభం'తో సమంతకు మంచి లాభాలే వచ్చేశాయి. మొత్తానికి సమంత కొత్త జర్నీ లాభాలతోనే ప్రారంభం అయింది.



# నేనెప్పుడూ నిత్య విద్యార్థినే!

-మొదటిపేజీ తరువాయి

సంవర్ధక శాఖ -టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం పాల్గొన్నారు. లైవ్ స్టాక్ రంగాన్ని అభివద్ధి చేయడం ద్వారా పేదరికాన్ని తగ్గించాలనే లక్ష్యంతో జీఎఫ్ఎస్‌టీ(గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టయినబుల్ ట్రాన్స్ ఫర్మేషన్) సంస్థ ఈ వర్క్ షాపు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సమావేశాలకు హాజరవుతూ కొత్త విషయాలను అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వత్తుల వారితో ముచ్చటించారు. వారి ఆదాయ, వ్యయాలపై చర్చించారు. సుమారు మూడు గంటలకు పైగా సీఎం సమావేశంలో పాల్గొన్నారు. భారతదేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో అగ్రగామి కాగా మన రాష్ట్రం అందులో వేగంగా పురోగతి సాధిస్తుండటం శుభ పరిణామం. గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంసం ఉత్పత్తిలో 5వ స్థానం, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో మన రాష్ట్రం ఉంది. లైవ్ స్టాక్‌లో 2014%-%15లో ఎ ఈక్క రూ.43,127 కోట్లు ఉండగా....2018%-%2019 నాటికి దానిని రూ.91,633 కోట్లకు పెంచాం. 2014%-%19 మధ్య ఇఅఎఖ21 శాతం ఉండగాం2019%-%24 మధ్య ఈ వద్ధి 11 శాతానికి తగ్గింది. 2024%-%25లో రూ.1.69 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రాష్ట్ర ఎ ఈక్కలో ఇది 11.23 శాతం. 2025%-%26 సంవత్సరానికి ఈ రంగంలో జీఎస్డీపీ వద్ధి లక్ష్యం రూ.1,95,460 కోట్లుగా పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. కానీ సేవల రంగం కూడా మెరుగవ్వాలి. ఇండస్ట్రీలు కూడా పెరగాలి. తెలంగాణ ఆదాయంలో 67 శాతం సేవల రంగం నుండే వస్తోంది. అదే మన రాష్ట్రంలో 46 శాతం మాత్రమే ఉంది. రాష్ట్రంలో సేవల రంగంతో పాటు ఇండస్ట్రీని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. మంచి అరోగ్యం కోసం ప్రోటీన్ ఫుడ్ వైపు ప్రజలు మళ్లుతున్నారు. మిల్లెట్స్ వంటి వాటిపై ఆసక్తి చూపతున్నారు. వీటితోపాటు పండ్లు, కూరగాయలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకోసమే మనం ఉద్యానవన పంటలను అధికంగా పండించాలి. ఉద్యావన పంటల సంరక్షణ కోసం మైక్రో ఇరిగేషన్ చాలా అవసరం. మైక్రో ఇరిగేషన్‌పై అప్పటి వాజ్ పేయి ప్రభుత్వానికి నేనొక నివేదిక ఇచ్చాను. ఆ నివేదికనే ఇప్పటికీ మైక్రో ఇరిగేషన్‌కు ఒక బైబిల్‌గా వాడుతున్నారు. మైక్రో ఇరిగేషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిరునామాగా ఉంది.

**నేను నిత్య విద్యార్థిని..**

నేనేప్పుడూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉంటాను. టెక్నాలజీలో చాలా మార్పులు వస్తున్నాయి. దాన్ని అందిపుచ్చుకున్నవారు మాత్రమే ముందుకు సాగగలరు. హైదరాబాద్‌లో ఐటీని అభివద్ధి చేసిన కారణంగా ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం పొందుతున్న వారు భారతీయులు కాగా అందులో 35 శాతం మంది తెలుగు వారు ఉన్నారు. ప్రస్తుతం నాలెడ్జ్, టెక్నాలజీ అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకొని ఎంట్రప్రెన్యూర్లను తయారు చేయాలి. అందుకోసం ఏర్పడిన సంస్థనే జీఎఫ్ఎస్టీ. ఈ సంస్థ ముందుకు సాగేందుకు కొంతమేరకు మేం సహాయపడతాం... దీన్ని జాతీయ స్థాయిలో గొప్ప సంస్థగా రూపు దిద్దవలసింది నిర్వాహకులే. నాంది ఫౌండేషన్ నా సహాయంతో రెడ్డి ల్యాబ్స్ అధినేత అప్పట్లో ప్రారంభించారు. ఆ తర్వాత దాని నిర్వహణ ఆనంద్ మహీంద్రా చేతికి వెళ్లింది. ఇప్పుడు నాంది ఫౌండేషన్ ఎంత సేవ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. అలాగే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ఒక ట్రస్టు గా ఆ రంగంలో సేవలందిస్తున్న సంస్థల్లో దేశంలోనే మేటైన ట్రస్టుగా ఉంది. అలాగే ఎన్. టి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# కోట్ల ఇంటి పేరు కనుమరుగునా

**కర్నూలు :** మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నారా? లేదా? అని అనిపించేలా ఉంది. గతంలో ఏ పదవీ లేనప్పుడే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి యాక్టివ్ గా తిరిగే వారు. అంతేకాదు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ఇంటిపేరు తెరమరుగు కాకుండా సూర్యప్రకాశ్ రెడ్డి ప్రయత్నించేవారు. కానీ 2024 ఎన్నికల నాటి నుంచి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎందుకో మౌనంగా ఉండటంతో పాటు ఒక శాసనసభ నియోజకవర్గానికే పరిమితయ్యారు. ఒకప్పుడు కర్నూలు జిల్లాను శాసించిన కోట్ల కుటుంబం ఇప్పుడు కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితమయింది. ఇక పార్టీలోనూ ఆయనకు పెద్దగా ప్రయారిటీ కనిపించకపోవడంతో తాను పార్టీ మారి తప్పు చేశానా? అన్న ఆలోచనలో పడిపోయారం టారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కుమారుడు. ఇప్పటికీ కోట్ల ఫ్యామిలీకి కర్నూలు జిల్లాలో మంచి పేరుంది. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ. అక్కడి నుంచి గెలిచి కాంగ్రెస్ హయాంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రి పదవి కూడా దక్కించుకోగలిగారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగానే కాకుండా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిపోయారు. ఎన్నో ఆశలు పెట్టుకుని పార్టీలో చేరిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి తర్వాత జరుగుతున్న పరిణామాలు రాజకీయంగా నీరసం తెప్పించాయని చెప్పాలిడోన్ నియోజకవర్గం నుంచి కూటమి హవాలో గెలుపొందిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా అది జరగలేదు.దీంతో ఆయన సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చాలా రోజుల తర్వాత శాసనసభకు పోటీ చేశారు. నిజానికి ఆయన కర్నూలు పార్లమెంటుకు పోటీ



చేయాలని ఉన్నా చంద్రబాబు డోన్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆయన శాసనసభకు పోటీ చేయాల్సి వచ్చింది. ఆయన ఎన్నికల వేళ నేరుగా కూడా ప్రజలతో చెప్పారు. తాను కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాల్సి ఉందని, అయితే అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయానని కన్నీటి పర్యతంతమయ్యారు. నిజానికి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎప్పుడూ శాసనసభ వైపు చూడలేదు. ఢిల్లీ వైపు ఆయన చూపు ఉంటుంది. పార్లమెంటు సభ్యుడిగా ఉంటే ఆ గౌరవం వేరు అని ఆయన భావిస్తారు. కుటుంబానికి ఉన్న ప్రతిష్టతో పాటు గౌరవం కూడా నిలబడుతుందని ఆయన అనుకుంటారు.కర్నూలు జిల్లా నుంచి టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలు మంత్రులుగా ఎంపిక చే?సుకోవడంతో కోట్ల సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే కేఈ కుటుంబానికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే రెండు కుటుంబాలకు రాజకీయ వైరం ఈ నాటిది కాదు. అందుకే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని చంద్రబాబు పక్కన పెట్టారన్న వాదనల్లో కూడా నిజముంది. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన పెద్దగా హాజరు కావడం లేదు అని చెబుతున్నారు. డోన్ లో అప్పుడప్పుడు పర్యటిస్తూ తాను ఎమ్మెల్యే అనేకంటే మాజీ ఎంపీగానే ఆయన చెలామణి అవుతూ తిరుగుతున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మొత్తం మీద కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రం ఏం చేయలేని పరిస్థితుల్లో మౌనంగానే ఉంటూ ఈ నాలుగేళ్లు గడిస్తే చాలు అని అనుకుంటున్నారట.

# తెలంగాణ బాటలో ఆంధ్రా...

**విజయవాడ :** నాన్‌లోకల్ కోటా రిజర్వేషన్లపై తెలంగాణ బాటలో ఏపీ పయనిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో 15శాతం నాన్ లోకల్ కోటాను తెలంగాణ స్థానికత కలిగిన వారికి పరిమితం చేయగా తాజాగా ఏపీలో కూడా అదే విధానాన్ని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికేతర కోటాకు కొత్త నిర్వచనాలపై స్పష్టత ఇచ్చింది.ఏపీలో 15శాతం నాన్ లోకల్ కోటా రిజర్వేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా నిర్ణయంతో ప్రొఫెషనల్ కోర్సులు, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్య కోర్సుల్లో ప్రస్తుతం అమలవుతున్న 15% నాన్ లోకల్, జనరల్ కోటా సీట్లను ఇకపై పూర్తిగా ఏపీ వారికే కేటాయిస్తారు.2025-26 విద్యా సంవత్సరంలో నాన్ లోకల్ కోటా 15% సీట్లు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన విద్యార్థులకే దక్కుతాయి. నాన్ లోకల్ సీట్లలో తెలంగాణకు చెందిన వారికి కూడా అవకాశం ఉండేది. ప్రభుత్వ ఉత్తర్వులతో తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల వారికి ఈ అవకాశం ఉండదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్యలో ప్రొఫెషనల్ కోర్సుల్లో అడ్మిషన్లు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతర నిర్వచనాలను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జీవో-20, 21, 22లను జారీ చేశారు. తెలంగాణలో స్థానికతపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానికులకే వర్తింప చేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో కన్వీనర్ కోటా సీట్లు 10%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు.

రెండు రీజియన్ల పరిధిలో ప్రవేశాలు..

ఏపీలో స్థానికత రెండు రీజి యన్లుగా అమలు చేస్తారు. ఆంధ్ర యూనివర్శిటీ, శ్రీవేంకటేశ్వర వర్శిటీ రీజియన్లుగా స్థానికతను నిర్ణయి స్తారు. విభజన తర్వాత 10 ఏళ్లుగా ఏపీలో ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేసేవారు. తాజాగా ఉస్మానియా రీజియన్ ఏపీలో తొలగించారు. ఇకపై ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర రీజియన్ల వారీగా సీట్లను భర్తీ చేస్తారు.

ఆంధ్ర రీజియన్‌లో ఈ జిల్లాలు..

ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాపట్నం,



తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు ఏయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల్లో చదివే విద్యార్థులను ఏయూ రీజియన్ స్థానికులుగా పరిగణిస్తారు.

శ్రీ వేంకటేశ్వర పరిధిలో జిల్లాలు...

ఉమ్మడి అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలు ఎస్వీయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల వారిని ఎస్వీ లోకల్‌గా పరిగణిస్తారు.స్థానికేతర, జనరల్ కోటా 15% సీట్ల కేటాయింపునకు కొన్ని నిబంధనలు విధించారు. ఆంధ్ర వర్సిటీ రీజియన్ అభ్యర్థులు.. శ్రీవేంకటే శ్వర రీజియన్‌లో 15% సీట్లకు పోటీ పడొచ్చు. శ్రీవేంకటేశ్వర రీజియన్ విద్యార్థులు.. ఆంధ్రా ప్రాంతంలో 15% స్థానికేతర సీట్లకు అర్హులవుతారు.

ఉద్యోగ ఉపాధి కారణాల రీత్యా తల్లిదండ్రులు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నా.. ఇద్దరిలో ఎవరైనా ఒకరు గతంలో పదేళ్ల పాటు ఏపీలో నివసించిన వారై ఉంటే వారి పిల్లలు ఈ కోటాలో పోటీ పడొచ్చు.

అభ్యర్థి ఏపీలో కనీసం 10 ఏళ్లు నివసించి ఉండాలి. రాష్ట్రం బయట చదువుకున్న కాలాన్ని మినహాయించిన తర్వాత పదేళ్లు ఏపీలో నివాసం ఉండాలి.

అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు గతంలో మాదిరిగానే రీజియన్ల వారీగా ఆరు నుంచి ఇంటర్మీడి యట్ చదువును ప్రామాణికంగా తీసుకుంటారు. బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ తదితర కోర్సులకు మొదట తొమ్మిదో తరగతి నుంచి ఇంట ర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్ల చదువును పరిగణలోకి తీసుకుంటారు.9 నుంచి ఇంటర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్లు ఆయా రీజియన్లలో చదవకపోయినా.. ఏడేళ్లలో నాలుగేళ్లు చదివి ఉండాలి. ఏడేళ్ల కాలంలో ఎక్కువ కాలం చదివిన ప్రాంతాన్ని వారి స్థానికతకు ప్రామాణికంగా తీసుకుంటారు.

స్థానిక ప్రాంతంలో ఏ విద్యా సంస్థల్లోనూ నాలుగేళ్లు చదవకపోయినా.. అభ్యర్థి హాజరయ్యే అర్హత పరీక్షకు ముందు నాలుగేళ్లు ఏ ప్రాంతంలో నివాసం ఉంటే దాన్ని స్థానికతగా పరిగణిస్తారు.

రెండు లేదా అంత కంటే ఎక్కువ ప్రాంతాల్లో చదివిన కాలం సమానంగా ఉంటే చివరిగా చదివిన ప్రాంతాన్ని స్థానికతగా తీసుకుంటారు.

రాష్ట్రంలో ఏడేళ్లు ఏ విద్యాసంస్థల్లో చదవకపోయినా.. అర్హత పరీక్ష రాయక ముందు నుంచి ఏడేళ్ల పాటు ఏపీలో నివసించి ఉంటే స్థానిక అభ్యర్థులుగా లెక్కిస్తారు. ఏపీలో ఉన్న ఏడేళ్లలో ఎక్కడ ఎక్కువ కాలం నివసించి ఉంటారో అక్కడ స్థానికులుగా పరిగణనలోకి వస్తారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాల యాలు, ఇతర అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యో గుల పిల్లలు ఏ రాష్ట్రానికి చెందిన వారైనా నాన్ లోకల్ సీట్లకు పోటీ పడొచ్చు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాములు కూడా నాన్‌లోకల్ కోటాకు అర్హులు అవుతారు. ఇతర రాష్ట్రాల వారు ఇక్కడ పనిచేస్తుంటే వారి భాగస్వామి భార్య లేదా భర్త స్థానికేతర కోటాకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## పండుగ వాతావరణంలో తెదేపా మహానాడు..

-మొదటిపేజీ తరువాయి

రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి" అని నేతలకు దిశానిర్దేశం చేశారు.

**మే 29న బహిరంగ సభ**

మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడులో.. మొదటి రోజు తెదేపా విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలు చేయనున్నారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో మునిగి 8 మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

చెరువు వద్ద ఆగారు. ఈ క్రమంలో ప్రమాద వశాత్తూ చెరువులో పడి ముగ్గురు మృతి చెందారు. మృతులు పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన అజయ్ (28), అభిలాష్ (16), సాగర్ (16)గా గుర్తించారు.

## 'ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు ఎలా బతకాలి? '




**తాడేపల్లి :** రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాలికొదిలేశారని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. కౌలుదారు రైతులనైతే చంద్రబాబు అస్సలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈరోజు(బుధవారం) తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన కారుమూరి.. జగన్ హయాంలో కౌలు రైతులకు పెద్ద పీట వేస్తే, చంద్రబాబు ప్రభుత్వం మాత్రం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. 'జగన్ హయాంలో కౌలు రైతులకు పెద్ద పీట వేశారు. పంట నష్టం వచ్చినా అందుకున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించారు. చంద్రబాబు వచ్చాక కౌలుదారీ కార్డులు తొలగించారు. ఖరీఫ్ సీజన్ కి మరో 15 రోజులే సమయం ఉంది. ఈలోపు కౌలుదారులకు కూడా న్యాయం చేయాలి. 80% మంది ఉన్న కౌలు రైతుల మేలు గురించి పట్టించుకోకపోవడం దారుణం. జగన హయాంలో తడిసిన ధాన్యం కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేశారు. కౌలు రైతుకు కూడా కార్డులు ఇస్తే ఎక్కడ ప్రభుత్వ మేలు చేయాల్సి వస్తుందోనని చంద్రబాబు ఇవ్వటం లేదు. 32 లక్షల మంది కౌలు రైతులు చంద్రబాబు వలన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు ఎలా బతకాలి?, వ్యవసాయ శాఖ మంత్రి ఏం చేస్తున్నారో అర్థం కావటం లేదు. వ్యవసాయం దండగ అనే ఆలోచనలోనే ఇంకా చంద్రబాబు ఉన్నారు. అమరావతి మీద చూపే ప్రేమ రైతుల మీద కూడా చూపించండి. పొగాకుకు ధరల్లేక రైతులు కన్నీళ్ళు పెడుతుంటే చంద్రబాబు ఎందుకు పట్టించుకోవడం లేదు?, పొగాకు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. జగన్ హయాంలో రూ.18 వేలు ఉన్న ధర ఇప్పుడు రూ.10వేలు కూడా లేదు రైతులను వదిలేసి అమరావతి, భ్రమరావతి అంటూ చంద్రబాబు తిరుగుతున్నారు. పొగాకు రైతులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుంది. వారి తరఫున పోరాటం చేస్తాం. పవన్ కళ్యాణ్ పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్రంతో మాట్లాడాలి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్.. అందరూ స్పెషల్ ఫ్లైట్లలో తిరుగుతున్నారు. ప్రభుత్వ సొమ్మును ఇష్టానుసారం వాడుకుంటున్నారు' అని మండిపడ్డారు.

## ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలు



-మొదటిపేజీ తరువాయి

తెలుసా. అవును నగరంలో విమ్స్ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. విమ్స్‌లోని ఎముకల విభాగానికి ఎక్కువ మంది వస్తుండగా.. మోకాళ్ల నొప్పులకు అత్యాధునిక ప్లాస్మా చికిత్స ఉచితంగా అందుబాటులో ఉంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేలల్లో ఖర్చయ్యే ఈ చికిత్సను విమ్స్‌లో ఉచితంగా అందిస్తున్నారు. దీని ద్వారా చాలా మంది నొప్పుల నుంచి ఉపశమనం పొందుతున్నారు. విమ్స్ ఆసుపత్రి ఇప్పుడు కేజీహెచ్‌కి మరో ఆసుపత్రిలా ఉపయోగపడుతుంది. కేజీహెచ్ దూరంగా ఉన్నవాళ్లు, శివారు ప్రాంతాల వాళ్లు ఇక్కడికి వస్తున్నారు. ప్రతిరోజు 500 నుంచి 700 మంది ఓపీకి వస్తుంటారు. అందులో 180 నుంచి 225 మంది వరకు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటారు. అన్ని విభాగాలకన్నా ఎముకల సమస్యలతో వచ్చేవాళ్లే ఎక్కువ.విమ్స్‌లో మోకాళ్ల నొప్పులకు సరికొత్త ప్లాస్మా ట్రీట్‌మెంట్ ఉంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ ట్రీట్‌మెంట్ చేయించుకుంటే చాలా డబ్బులు అవుతాయి. కానీ విమ్స్‌లో మాత్రం ఉచితంగా చేస్తున్నారు. దీని ద్వారా ఏటా వేల మంది నొప్పులు తగ్గిపోతున్నాయి. 50 ఏళ్లు దాటకుండానే చాలామంది మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని.. కొంతమందికి మోకాళ్ల చిప్పలు అరిగిపోయి నడవలేని పరిస్థితి వస్తుంది. దీనికి ప్లాస్మా థెరపీ అనే కొత్త వైద్యం అందుబాటులో ఉంది.బయట ఆసుపత్రుల్లో ఈ ట్రీట్మెంట్ ఖరీదైనది కావడంతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి విమ్స్‌లో ఉచితంగా ప్లాస్మా చికిత్స అందిస్తున్నాము అన్నారు. ఈ ట్రీట్‌మెంట్‌లో మోకాళ్లలోని రక్తాన్ని తీసి, దాని బదులు ప్లాస్మాను ఎక్కిస్తారు. ఇలా రెండు మూడు సార్లు చేస్తే రోగులు నార్మల్‌గా నడవగలుగుతారు. ఈ విభాగంలో 5 మంది డాక్టర్లు, 10 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడేవాళ్లకు పీఆర్‌పీ విధానంలో ట్రీట్‌మెంట్ చేస్తున్నారు అక్కడి డాక్టర్లు. దీనివల్ల రోగులు నొప్పి లేకుండా నడవగలుగుతారని.. ఈ తరహా చికిత్స రాష్ట్రంలో మరే ఇతర ప్రభుత్వాసుపత్రిలో లేదని.. ఆ ఘనత విమ్స్‌కే దక్కుతుందంటున్నారు. ఎముకల విభాగం ఓపీకి ఎక్కువ మంది వస్తుండగా.. ఫిజియోథెరపీతోనే చాలామందికి నొప్పులు తగ్గుతున్నాయట.. అవసరమైన వాళ్లకు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు డాక్టర్లు. విమ్స్‌లో ఏడాదిలో మోకాళ్ల చిప్పల మార్పిడి - 38, తుంటి ఎముక - 22, ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరపి(పీఆర్‌పీ) (మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి) - 1800, ఫిజియో థెరపి - 18,000 పూర్తిచేశామంటున్నారు. విశాఖవాసులు ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు విమ్స్ డాక్టర్లు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.